RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 123 పేజీలు: 08 శుక్రవారం17అక్టోబర్2025

# గూగుల్ రాకతో ప్రపంచం చూపు ఏపీ వైపు

ప్రజా గొంతుక డెస్క్ ఏపీతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే జీఎస్టీ సంస్కరణలకు సార్థకత చేకూరుతుందని స్పష్టం చేశారు.అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఏపీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సీఈఓ నాతో చెప్పారు. డేటా సెంటర్, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుంది. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుంది.





# రేవంత్ పాలనలో పెరిగిన వలసలు

ప్రజా గొంతుక డెస్క్ రేవంత్‌రెడ్డి 22నెలల పాలనలో అనూహ్యంగా వలసలు పెరిగాయని మాజీ మంత్రి తన్నీరు హరీషరావు ఆరోపించారు. గల్ఫ్‌లోని జోర్డాన్‌లో చిక్కుకుని స్వగ్రామాలకు తిరిగిరాలేక ఆవేదన చెందుతున్న 12మంది తెలంగాణ కార్మికులకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు.అన్నివర్గాల ప్రజలను మోసం చేసినట్లుగానే, గల్ఫ్ కార్మికులను కూడా కాంగ్రెస్ మోసం చేసిందని, అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పిన గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమబోర్డుపై ఇప్పటికీ అతీగతీలేదని ఆరోపించారు.



# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

ప్రజా గొంతుక డెస్క్ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల కన్నా ఎక్కువ ఉంటే పోటీ అనర్హతగా ఉన్న నిబంధనను మంత్రివర్గం ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇద్దరి కన్నా ఎక్కువ ఉన్నా పోటీ చేయొచ్చని చెప్పారు. ఇక, కేంద్రం సహకరించకపోయినా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు.

# పదో తరగతిలో 33 మార్కులకే పాస్

ప్రజా గొంతుక డెస్క్ పదోతరగతి విద్యార్థులకు కర్ణాటక ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పబ్లిక్ పరీక్షలో పాస్ మార్కులు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇకపై ప్రతీ సబ్జెక్ట్ లో 33 మార్కులు తెచ్చుకుంటే పాస్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.ఒకటీ అరా మార్కులతో పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని, దీనిని నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని కర్ణాటక మంత్రి మధు బంగారప్ప పేర్కొన్నారు





# కామారెడ్డి డిక్లరేషన్‌కే కట్టుబడి ఉన్నాం

ప్రజా గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదుఅని టీపీసీసీ చీఫ్ మహేహ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు మద్దతు ఇస్తున్నాం. బంద్ విజయవంతం కావాలి. బీసీ బంద్‌తో కనువిప్పు కలగాలి. అసెంబ్లీలో మద్దతు ఇచ్చి బయటకు వచ్చి మోకాలడ్డు పడుతున్నారు. రాహుల్ గాంధీ ఎవరి వాటా వారికి నినాదం.. ఉద్యమంగా మారింది. రాహుల్ గాంధీ నినాదం గొప్ప వరం.బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయ పరంగా పోరాడుదాం. రాజకీయాలు ఎన్నికల వరకే. రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది. రిజర్వేషన్ల 9 వ షెడ్యూల్ చేర్చే విషయంలో ప్రధాని మోదీని అడిగేందుకు బీజేపీ నేతలు ఎందుకు జంకుతున్నారు. బీజేపీ బిఆర్ఎస్‌లో పాయికారి ఒప్పందంతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్నారు.



# ఇక చికెన్ షాపులకు లైసెన్సులు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో మాంస వ్యాపార రంగంలో పెద్ద మార్పుకు పునాది పడబోతోంది. ప్రతి కాలనీ, ప్రతి మూలన ఉన్న చికెన్, మటన్ షాపులు ఇప్పుడు నియంత్రణ పరిధిలోకి రానున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం రూపొందిస్తూ చికెన్ షాపులకు తప్పనిసరిగా లైసెన్స్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ ఆలోచన వెనుక ఉన్న ఉద్దేశ్యం వాణిజ్య పరిమితి కాదు. ప్రజా ఆరోగ్యం, నాణ్యతపై ప్రభుత్వం చూపుతున్న జాగ్రత్త. అక్రమంగా పనిచేస్తున్న మాంస దుకాణాలు, స్టెరాయిడ్లతో పెంచిన కోళ్ల విక్రయం, సానిటరీ ప్రమాణాల లేకపోవడం వంటి అంశాలు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునేలా చేశాయి.

# 16వేల ఉద్యోగులపై నెస్లే వేటు




ప్రజా గొంతుక డెస్క్ ప్రముఖ గ్లోబల్ ప్యాకేజ్డ్ ఫుడ్ కంపెనీ నెస్లే తమ వేలాది మంది ఉద్యోగులపై వేటు వేయాలని నిర్ణయించింది. వచ్చే రెండేండ్లలో 16,000 మంది సిబ్బందిని ఇంటికి పంపించనున్నట్లు ఆ కంపెనీ సీఈఓ ఫిలిప్ నవ్రాటిల్ వెల్లడించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం17అక్టోబర్2025

### ఎస్ జి ఎఫ్ క్రీడల సందర్భంగావ్యాయామ

## ఉపాధ్యాయులకు ట్రాక్ సూట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్





ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 16 పటాన్చెరు రేపటి నుండి పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా ప్రారంభం కానున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీలను పురస్కరించుకొని వ్యాయామ ఉపాధ్యాయులకు సొంత నిధులతో కొనుగోలు చేసిన ట్రాక్ సూట్లను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు 33 జిల్లాల నుండి క్రీడాకారులు పోటీలలో పాల్గొనబోతున్నారని తెలిపారు

## బొల్లారంలో శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్ నూతన రామ మందిర నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 16 బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ రామ మందిరం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు బుధవారం బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించడంలో దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200 దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు

## గుంతలతో ప్రమాదాలు- చోద్యం చూస్తున్న అధికారులు..

మధిర అభివృద్ధి అంటే గుంతలతో దర్శనమిచ్చే రోడ్లేనా... ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఎంతోకాలంగా మధిరలో రోడ్లన్నీ పలు ప్రాంతాల్లో గుంతల పడి ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోని వైనం.మధిర మున్సిపాలిటీ పరిధిలోని అనేక ప్రాంతాల్లో ఆర్ అండ్ బి మున్సిపాలిటీకి సంబంధించిన రోడ్లలో భారీ గుంతలు ఏర్పడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎన్నోసార్లు అధికారులకు తెలిసిన కూడా తూతూ మంత్రంగా మట్టి పోసి మరమ్మత్తులు చేపడుతున్నారే కానీ ప్రమాద నివారణకు గుంతలను పూడ్చి ప్రజలకు సౌకర్యంతమైన రవాణా సౌకర్యాన్ని కల్పించడంలో ప్రభుత్వ అధికారులు విఫలం అయ్యారు. మధిర - విజయవాడ రోడ్డు పాత కళామందిర్ ఎదురుగా భారీగా గుంత పడి గత కొన్ని రోజులుగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.ప్రభుత్వ అధికారులకు తెలియజేసిన కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వ ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యాన్ని వీడి గుంతల పూడ్చి వాహనదారులను ప్రమాదాల భారీ నుండి కాపాడవలసిందిగా వేడుకుంటున్నారు.ప్రభుత్వ అధికారులారా నిర్లక్ష్యాన్ని వీడండి ప్రజల ప్రాణాలను సంరక్షించండి.



## నవతరం ఆధ్వర్యంలో ఎంబీబీఎస్ లో సీటు సాధించిన రాజేష్ కు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన తోటపల్లి బిక్షాలు కుమారుడు తోటపల్లి రాజేష్ ఎంబీబీఎస్ లో కరీంనగర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ నందు సీటు సాధించిన సందర్భంగా నవతరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నవతరం గౌరవ అధ్యక్షులు దోమందుల సామేలు నవతరం అధ్యక్షులు కోటా లోకేష్ నవతరం ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ నవతరం సభ్యులు కుంపటి శ్రీనివాసరావు కొర్లపాటి శ్రీనివాసరావు కొర్లపాటి వెంకటేశ్వర రావు మారపాక బాబురావు బాలరాజు కొర్లపాటి యోహాను మరియు వివిధ హెూదాలలో ఉన్న గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వివక్షత ఎక్కడుంటుందో టీజేయు అక్కడుంటుంది కప్పర ప్రసాద్‌రావు రాష్ట్ర అధ్యక్షులు








ప్రజల సమస్యల పరిష్కారమే టీజేయు ధ్యేయం జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతర పోరాటం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 16 సంగారెడ్డి వివక్షత ఎక్కడ ఉంటుందో అక్కడ టీజేయు ఉంటుంది అని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్‌రావు స్పష్టం చేశారు టీజేయు ఆధ్వర్యంలో జరిగిన 14వ రాష్ట్ర వార్షికోత్సవ మహాసభలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు కేవలం వార్తలు రాయడం కాదు సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా ఉండాలని చెప్పారు కొన్ని దశాబ్దాల క్రితం నక్సలైట్ల లేఖలు మీడియాకు అందించేవారు యూనియన్ నాయకులు అని చెప్పుకున్నా ప్రజల కోసమే పనిచేసే నిజమైన జర్నలిస్టులు టీజేయులోనే ఉన్నారు అన్నారు అతను కొనసాగిస్తూ టీజేయు తెలంగాణ కోసం మాత్రమే కాదు ప్రజల కోసం పనిచేసే ఏకైక యూనియన్ కెసిఆర్ నియంత పాలనలో జర్నలిస్టులు ఎదుర్కొన్న ఇబ్బందులను నిర్లక్ష్యం చేయలేదు సత్యానికి నిలబడి ప్రజాస్వామ్య రక్షణ కోసం పోరాడిన టీజేయు గర్వించదగ్గ స్థాయికి చేరింది గద్దె ఎవరిదైనా పెద్ద విషయం కాదు కానీ కేసీఆర్‌ను గద్దె దింపగలిగాం అన్నదే గర్వకారణం అన్నారు జర్నలిస్టుల సంక్షేమం కోసం టీజేయు కృషి చేస్తున్నదని ఆయన వివరించారు ఇళ్ల నిర్మాణం హెల్త్ కార్డులు ఉచిత విద్య పెన్షన్ వంటి సదుపాయాలపై ప్రభుత్వం వద్ద విన్నపాలు చేశాం ప్రతి జర్నలిస్టు గౌరవప్రదమైన జీవితం గడపడం మా ధ్యేయం అన్నారు మాస్టర్ జీ మాట్లాడుతూ జర్నలిస్టులపై వివక్షతను పూర్తిగా తొలగించాలని తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న జర్నలిస్టులకు తగిన న్యాయం జరగాలని అన్నారు తాడిత పీడిత జనాల పక్షాన నిలబడి నిజమైన వార్తలు రాయడం ద్వారానే అంబేద్కర్ కలలుగన్న సమానత్వ రాజ్యం సాధ్యం అవుతుంది అన్నారు సీనియర్ జర్నలిస్టు దుర్గం రవీందర్ మాట్లాడుతూ నిజం రాసే జర్నలిస్టులు ఎల్లప్పుడూ కష్టాలను ఎదుర్కొంటారు షోయబ్ ఉల్లా ఖాన్ వంటి నిజాయితీ గల జర్నలిస్టులు సత్యం చెప్పినందుకు ప్రాణాలు అర్పించారు రజాకార్లు ఒకే మతానికి చెందినవారు కాదు అన్ని వర్గాల్లో ఉన్నారు అన్నారు ఐఎఫ్‌డబ్ల్యూజే ఉపాధ్యక్షుడు డాక్టర్ పెద్దాపురం నరసింహ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద జర్నలిస్టు యూనియన్ ఐఎఫ్‌డబ్ల్యూజే ప్రపంచవ్యాప్తంగా మన యూనియన్ ప్రతిష్టను నిలబెట్టుకుంది టీజేయు చేసే ప్రతి న్యాయమైన పోరాటానికి ఐఎఫ్‌డబ్ల్యూజే పూర్తి మద్దతు ఇస్తుంది అన్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి మాట్లాడుతూ టీజేయు అంటేనే నిబద్ధతగల యూనియన్ ఇందులో పని చేయడం గర్వకారణం ఎవరైనా జర్నలిస్టుకు కష్టం వచ్చినప్పుడు రాష్ట్ర అధ్యక్షుడు వెంటనే స్పందించడం ఆయన నైజం ఇతర యూనియన్లలో లేని స్వేచ్ఛ టీజేయులో ఉంది అన్నారు ఈ సందర్భంగా డా భరత్‌కుమార్ శర్మ రాష్ట్ర కార్యదర్శి దశరథ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం పలువురు జర్నలిస్టులకు సన్మానాలు చేశారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌డబ్ల్యూజే కార్యదర్శి డా భరత్‌కుమార్ శర్మ రాష్ట్ర కార్యదర్శులు సిహెచ్ శ్రీనివాస్ సంగారెడ్డి ఇంచార్జ్ బాపురావు దశరథ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య జిల్లాధ్యక్షులు వల్లపు శ్రీనివాస్ కృష్ణమూర్తి రామయ్య షానూర్ బాబా ప్రసాద్ సుదర్శన్ సిద్ధల రవి రమేష్ గౌడ్ గంద్ర నరేందర్ ఫసియోద్దీన్ గుడాల శేఖర్ శ్రీకాంత్ సాగర్ శ్రీనివాస్ బైరి ప్రభాకర్ రాజేంద్రప్రసాద్ పశుపతి తదితరులు పాల్గొన్నారు

## రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి...... ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి



ఇరుగు పుల్లారావు క్రొత్తగా నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేయడంతో పాటు, ఉన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో రోడ్ల నిర్వహణపై రోడ్లు, భవనాల శాఖ, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు రహదారులు చాలా చోట్ల దెబ్బతిన్నాయని అన్నారు. దెబ్బతిన్న రోడ్ల గుంతలు చిన్న చిన్న మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు.జిల్లా ప్రవేశం వద్ద నలువైపులా జిల్లాకు సంబంధించి నామ బోర్డులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రం ప్రవేశం వద్ద రోడ్లు దెబ్బతిని ఉన్నాయని నగర పరిధిలోని రోడ్ల నిర్వహణ నగరపాలక సంస్థ చేపడుతుండగా ప్రారంభం వద్ద సంబంధిత శాఖలు రోడ్ల నిర్వహణ చేయాలని కలెక్టర్ అన్నారు. నగర ప్రవేశం వద్ద గ్రీనరీతో సుందరీకరణ పనులు చేయాలని అన్నారు. జిల్లాలో రోడ్ల విస్తరణ మరమ్మత్తులు, నూతన రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్ వివరాలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అనుమతికి సమర్పించిన ప్రతిపాదనల స్థితిని తెలుసుకొని అనుమతి పొందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రహదారి భద్రత అధికారులుగా మనపై ఉందని కలెక్టర్ అన్నారు. బైపాస్ బ్రిడ్జి వెడల్పుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అల్లిపురం వెలుగుమట్ల తదితర ప్రదేశాల్లో విద్యుత్ స్తంభాల తరలింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. మంజూరయిన రోడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు.ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఎస్ ఇ యాకుబ్ ట్రాన్స్కో ఎస్ ఇ శ్రీనివాసాచారి నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి ఆర్ అండ్ బి ఇఇ లు పవార్ తానేశ్వర్ నేషనల్ హైవే ఇఇ యుగంధర్ డిఇ లు ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి నిజాయితీ చాటుకున్న మధిర డిపో ఆర్టీసీ సిబ్బంది

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర డిపో బస్సు నెం టీ వైస్ 04 యూ డి 1616 పల్లెవెలుగు బస్సు, ఖమ్మం నుండి మధిర కు వస్తుండగా ఒక ప్రయాణికుడు పేరు పి స్వామి బాబు, కోస్తాల గ్రామం (వైరా మండలం)వాస్తవ్యులుఖమ్మం నుండి తాటిపూడి కు ప్రయాణం చేస్తూ తను కూర్చున్న సీట్ లో తన యొక్క మొబైల్ ఫోన్ మర్చిపోయి బస్సు ను తాటిపూడి లో దిగి వెళ్ళినారు.బస్సు మధిర బస్టాండ్ కి వెళ్ళిన తర్వాత బస్సు లో మొబైల్ ఫోన్ పడి ఉండడం గమనించిన బస్సు కండక్టర్. వి. కిరణ్ బాబు ఇ.826803 మొబైల్ లోని నంబర్స్ ద్వారా సదరు ప్రయాణికుడి కి సమాచారం ఇవ్వడం జరిగింది. సెక్యూరిటీ సిబ్బంది- రాజేష్ సమక్షంలో రు 20,000/- విలువ గల మొబైల్ ఫోన్ ను సదరు ప్రయాణికుడి కి అప్పగించడం జరిగింది. పోయిన తన మొబైల్ ను తిరిగి అందజేసినందుకు కండక్టర్ కి మరియు గౌరవ డిపో మేనేజర్ డి.శంకర్రావు కి మధిర డిపో సిబ్బంది కి ఈ సందర్భంగా సదరు ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.




### ఆర్థిక ఇబ్బందులతో ఇద్దరు స్నేహితులు పురుగులు

## మందు తాగి ఆత్మహత్యాయత్నం





ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో ఘటన.. ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామానికి చెందిన ఇద్దరు స్నేహితులు ఆర్థిక సమస్యల నేపథ్యంలో బుధవారం రాత్రి ఆత్మహత్యకు యత్నించారు. సమాచారం ప్రకారం ఆముదాల రాము షేక్ జానీ అనే యువకులు మద్యం సేవించి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలుస్తోంది.మద్యం సేవించి పడి ఉన్న వారిని స్థానిక మాజీ సర్పంచ్ గంట తిరుపతమ్మ, శ్రీనివాస్ వారి అనుచరులు గుర్తించి తక్షణమే మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వారిలో ఆముదాల రాము పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మరో వ్యక్తి షేక్ జానీ మధిర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.



## చలో రాజ్ భవన్ ను జయప్రదం చేయండి... సి పి యం

నల్గొండ జిల్లా ప్రతినిధి /షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:16 బీసీలకు 42% రిజర్వేషన్లకై సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 17న నిర్వహించ తలపెట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గురువారం నిడమానూరు లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లుమాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు కాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును గవర్నర్ ఆమోదం తెలపకుండా, రాష్ట్రపతికి పంపడం, రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉండటం, పార్లమెంటులో ఆమోదం తెలిపి రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్లు అమలయేటట్లు పోరాటం చేయాలని కోరారు, బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదని, వారు అన్నారు. 42 శాతం %దీజ% రిజర్వేషన్లు అమలు చేయాలని ఈనెల 17న సిపిఎం ఆధ్వర్యంలో తలపెట్టిన చలో రాజ్ భవన్ ను, 18వ తేదీన బీసీ సంఘాలు, బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలోలి నిర్వహించే రాష్ట్ర బంద్ కు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు సామాజిక శక్తులు, బీసీ వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోమాండ్ల గురువయ్య, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ, వింజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఇంటాస్ ఫౌండేషన్ ద్వారా ఉచిత ఫ్యాక్టర్ పంపిణీ మరియు డాక్టర్ కన్సల్టేషన్ క్యాంప్




ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 16 ఇంటాస్ ఫౌండేషన్ ద్వారా హైదరాబాద్‌లోని అప్నా ఘర్ ట్రాన్సిట్ హెూమ్‌లో సంగారెడ్డి జిల్లా హిమోఫిలియా లబ్ధిదారుల కోసం 12-10-2025న ఫ్యాక్టర్ డిస్ట్రిబ్యూషన్ మరియు డాక్టర్ కన్సల్టేషన్ క్యాంప్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్ నుండి జనరల్ మెడిసిన్ డాక్టర్ వెంకటేష్ మరియు ఇంటాస్ ఫౌండేషన్ నుండి రీజినల్ కోఆర్డినేటర్ శ్రీమతి సవితా కిని ఈ రోజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు డాక్టర్ వెంకటేష్ హిమోఫిలియాపై అవగాహన కల్పించారు మరియు నివారణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా మాట్లాడారు డాక్టర్ వెంకటేష్ డాక్టర్ కన్సల్టేషన్ నిర్వహించారు ప్రతి లబ్ధిదారుని తో మరింత సంప్రదింపులు జరిపి వారి చికిత్స చరిత్ర మరియు వారు రోజువారీ జీవితంలో ఎదుర్కొంటున్న సంఘటనలను తెలుసుకోని ఆయన పూర్తిగా విశ్లేషించారు మరియు వారి సమస్యలకు తగిన పరిష్కారం అందించారు తద్వారా సాధారణ జీవితాన్ని గడపవచ్చు అని తెలిపారు ఈ డాక్టర్ కన్సల్టేషన్ ద్వారా 13 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందారు 13 మంది లబ్ధిదారులకు 26 ఫ్యాక్టర్ 8 వైల్స్ ఇంటాస్ ఫౌండేషన్ ద్వారా అందించబడ్డాయి ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీకి చెందిన ఇంటర్ విద్యార్థులు ప్రసన్న చంద్రిక ఆంజనేయులు ఇంటాస్ ఫౌండేషన్‌కు చెందిన కరుణాకర్ సుజాత శివ పాల్గొన్నారు




## సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం... ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకుంది.పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎలాంటి వేతనం లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్న నలుగురు వాలంటీర్లకు గౌరవ వేతనం అందించే కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.వారి అంకితభావాన్ని గుర్తించి,ట్రస్ట్ ఒక్కొక్కరికి రూ.4,500 చొప్పున మొత్తం రూ.18వేల ఆర్థిక సహాయం అందించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ హాజరయ్యారు.వాలంటీర్ల సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ప్రజా సేవలో వాలంటీర్లు చూపుతున్న అంకితభావం నిజంగా ప్రశంసనీయం.సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న వారికి తోడుగా నిలబడడం మనందరి బాధ్యత.వారి సేవలకు ప్రోత్సాహంగానే ఈ చిన్న సహాయాన్ని అందించామని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా,ముఖ్యంగా ఆరోగ్య, విద్యా రంగాల్లో కొనసాగించే సంకల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ గౌరవ వేతన కార్యక్రమంలో సహకరించిన గంట రాములు యాదవ్,మేకల మల్లేశం యాదవ్ తో పాటు సందనవేని రాజేందర్ యాదవ్,గొడుగు రాజకుమార్ యాదవ్ లకు ట్రస్ట్ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,ట్రస్టీలు బత్తిని లక్ష్మణ్ యాదవ్,మేకల కొమురయ్య యాదవ్,మల్లెత్తుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జీడిమెట్ల ట్రాఫిక్ కానిస్టేబుల్ శివకుమార్ ని అభినందనలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 ( ప్రజా గొంతుక ) జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ నరసింహారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ శివ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు నిన్న ప్రాణాలకు తెగించి రెప్పపాటులో జరగబోయే ప్రమాదాన్ని ఆపడం జరిగినది.ఒక్క క్షణం ఆలస్యం చేసి ఉంటే ఒక నిండు ప్రాణం బస్సు కింద నలిగిపోయి ఉండేది. బస్సు పక్క నుండి వెళు న్నటువంటి టూవీలర్ పైన వెళ్తున్నటువంటి వ్యక్తి ఒక్కసారిగా జారి కింద పడిపోయాడు. వెంటనే ఆ వ్యక్తిని శివ కాపాడటం జరిగినది అదే కాకుండా శివతో మాట్లాడుతున్నప్పుడు రక్తదానం, మిగిలిపోయిన అన్నంని పేద ప్రజలకు పంచడంలో కూడా తను సేవలందిస్తున్నట్లు తెలుసుకొని అభినందించిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి. ఈ కార్యక్రమంలో ఎస్ వి జి నాయుడు , మరలింగ , పవన్ , ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సైపైచర్యలుతీసుకోవాలి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): వమర్రిగూడ ఎస్సై సామాజిక వర్గానికి కొమ్ముకాస్తున్నాడని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దోమల వెంకటయ్య యాదవ్ విమర్శించారు. మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు .మర్రిగూడ మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో శాంతియుతంగా దుర్గామాత శోభాయాత్ర నిర్వహించిన యువకులపై అన్యాయంగా అక్రమ కేసు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు ఉన్నంత అధికారులు తక్షణమే స్పందించి చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డీజీపీని కలిసి ఎస్సై తీరుపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టిడిపి మండల ఉపాధ్యక్షుడు గొల్లపూడి చిన్న, మండల నాయకులు దేవరకొండ సత్తయ్య ,కాసర్ల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గుణగంటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## 18న బీసీ బందును జయప్రదం చేయాలి..

బీసీ సంక్షేమ సంఘ నాంపల్లి మండలమహిళా అధ్యక్షురాలు ...బిరుదోజు ఉష నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:అక్టోబర్:16 ఈనెల 18నబీసీలకు 42శాతం స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ల బిల్లుపైజరుగుతున్న కుట్రలకు నిరసనగా నిర్వహించే బందునుజయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాంపల్లి మండల మహిళా అధ్యక్షురాలు బిరుదోజు ఉష కోరారు. బుధవారం మండలకేంద్రంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలోబీసీలకు 42శాతం రిజర్వేషన్లు రాకుండా స్టే ఇవ్వడందారుణం అన్నారు. బీసీలను ఎ ఓట్లు వేసే యంత్రాలుగావాడుకుంటున్నారని, బీసీలందరూ ఐక్యంగా ఉద్యమాలు చేసిచేసి రిజర్వేషన్లు సాధించుకొని రాజ్యాధికారం పొందాలని కోరారు. బందుకువ్యాపారవర్గాలు, విద్యాసంస్థలు, వాహన దారులు స్వచ్ఛందంగా బందులో పాల్గొనిసహకరించాలని కోరారు.





## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు సాల్వీడు విద్యార్థులు ఎంపిక

ప్రధానోపాధ్యాయులు రామచందర్.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా కుషాయిగూడలో జరిగిన 69వ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ టోర్నమెంట్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాల్వీడ్ విద్యార్థులు సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో కె లావణ్య మరియు వాలీబాల్ అండర్ 17 బాలికల విభాగంలో కే సింధు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రంగారెడ్డి జిల్లా తరపున రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొనే జట్టులోకి పరిగి జోన్ నుండి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచందర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడం సాల్వీడ్ పాఠశాలకు మరియు పరిగి జోన్ కు గర్వకారణమని కొనియాడారు.క్రీడల్లో రాణించటం ద్వారా జీవితంలో ఎంతో ఎదుగుదలకు కారణమవుతారని అన్నారు.క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం క్రమశిక్షణ దేవదారుడ్యం పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఇద్దరినీ మరియు వారి వెంట ఉండి ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కేశవలును ప్రధానోపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సంతోష నర్సింహులు,పాఠశాల ఉపాధ్యాయుల మన్నన్,తులసి నాయక్,రమేష్ కుమార్,ప్రసాద్, సంతోషి పాల్గొన్నారు.



## పదవీ విరమణ సందర్భంగా సన్మానం

కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలోప్రజాగొంతుక న్యూస్. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్కామారెడ్డి జిల్లాలో కేంద్రంలో జిల్లా ఆప్తాల్మక్ అధికారిగా 39 సంవత్సరాలు సేవలు అందించి, పదవీ విరమణ పొందిన సనేబోయిన లింబాద్రి ని ఈ రోజు కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 39 సంవత్సరాలుగా ప్రభుత్వ అధికారిగా ఎంతో మంది పేదలకు కంటికి సంబంధించిన చికిత్సలను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో తక్కువ ఫీజుతో పేదవారికి కంటి పరీక్షలు, ఆపరేషన్లను నిర్వహించి ఆదర్శంగా సనబోయిన లింభాద్రి నిలవడం జరిగిందని,భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను పేద ప్రజల కోసం నిర్వహించాలని,వీరి సహకారంతో భవిష్యత్తులో కంటి పరీక్షల శిబిరాలను,ఉచిత ఆపరేషన్లను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ చేసిన పబ్బ మహేష్ గుప్తా.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 16 : మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల114 మంది విద్యార్థిని,విద్యార్థులు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, వారి సొంత నిధుల నుండి ఏకరూప యూనిఫామ్స్ (దుస్తులు)అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పబ్బా మహేష్ కు కళాశాల ప్రిన్సిపల్ శైలజ విన్నపు మేరకు కళాశాలకు డెస్కు, ల్యాప్టాప్ త్వరలో అందిస్తానని తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటదని తెలపడం జరిగింది. కళాశాల విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని జిల్లాలో మంచి ర్యాంకులు తీసుకురావాలని కోరారు శివంపేట కళాశాలకు పేరు వచ్చేలా కళాశాల అధ్యాపకులకు విద్యార్థులకు కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులురాజా రమణగౌడ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,స్థానిక సర్పంచ్ తాజా మాజీ పత్రాలశ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగళ్ల లక్ష్మీ నరసయ్య,పిఏసిఎస్ డైరెక్టర్,పాపమొల్ల యాదగౌడ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచులు, కొంతన్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్,దంతన్ పల్లి,మాజీ సర్పంచ్, దుర్గేష్,తాజా మాజీ వార్డ్ సభ్యులు, బాసంపల్లి పోచగౌడ్ వంజరి కొండల్,కొవ్వూరి వెంకటేష్, ముయ్యడి సింహం,కమలయ్య గారి లక్ష్మీనారాయణ,పంబాల సంతోష్,అలాగే బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ,నాగేశ్వరరావు బాసంపల్లి రామాగౌడ్ , త్రినేష్ గౌడ్ రవినాయక్ నవీన్ అశోక్,అరిగే ముత్యాలు పి ఎం జి యువసేన సభ్యులు కళాశాల సిబ్బంది కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన అతిథులను కళాశాల తరుపున సన్మానించారు.




## బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం చలో రాజభవన్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ సీపీఐ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్‌సిపిఎం కుత్బుల్లాపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పసుల అంజయ్య అధ్యక్షతన షాపూర్ నగర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ.... తెలంగాణలో42% బిసి రిజర్వేషన్లకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే చట్టం చేయాలని బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో అక్టోబర్ 17న ఉదయం 10.00 గంటలకు ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అట్లనే బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన అక్టోబర్ 18న తెలంగాణ బంద్ కు సిపిఎం పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని బందులో పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో పాల్గొంటారని 42% రిజర్వేషన్లు సాధించేవరకు బీసీ సంఘాలకు వెన్నుదన్నుగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య రావుల స్వాతి మరియు వెంకయ్య నాగభూషణం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 17 అక్టోబర్ 2025

## పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా వ్యాసరచన, ఫోటోగ్రఫీ పోటీలు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగుండం కమిషనరేట్, పెద్దపల్లి, మంచిర్యాల్ ప్రజల రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమాలు ఈ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు కమిషనరేట్ పరిధిలో ఘనంగా నిర్వహించనున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్. ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి, పోలీస్ విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాలు, ప్రజల రక్షణలో పోలీస్ పాత్ర, పోలీస్ అమరవీరుల త్యాగాలు, పోలీస్ సేవల వైభవం వంటి అంశాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు.వ్యాసరచన పోటీలు:కమిషనరేట్ స్థాయిలో రెండు కేటగిరీలలో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు.కేటగిరీ%-%1: కానిస్టేబుల్ నుండి ఎఎస్ఐ స్థాయి అధికారుల వరకు %-% "జెండర్ డిస్క్రిమినేషన్ అట్ వర్క్ ప్లేస్ " కేటగిరీ%-%2: ఎస్ఐ మరియు పై స్థాయి అధికారుల కోసం %-% "స్ట్రెంగ్త్నింగ్ అఫ్ గ్రౌండ్ లెవెల్ పోలీసింగ్ " ఈ వ్యాసరచన పోటీలు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 500 పదాలకు మించకుండా రాయాలని, ప్రతిభ కనబరిచిన ముగ్గురికి అవార్డులు ప్రదానం చేసి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత కల్పించబడుతుందని తెలిపారు.అదేవిధంగా కమిషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీలు, పోలీస్ అమరవీరుల కుటుంబాల సందర్శన, కళా బృందాల ద్వారా పాటల ప్రదర్శనలు, బ్యానర్ల ఏర్పాటు వంటి పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు.ఫోటోగ్రఫీ %ు% షార్ట్ ఫిల్మ్ పోటీలు: పోలీస్ త్యాగాలు, విధుల్లో ప్రతిభను ప్రతిబింబించే అంశాలపై గరిష్టంగా 3 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్స్, 10%ఇ%8 సైజు ఫోటోలు తయారుచేసి అక్టోబర్ 23వ తేదీ సాయంత్రం లోగా స్పెషల్ బ్రాంచ్ (%బీ×దీ%) కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ఎంపికైన మూడు షార్ట్ ఫిల్మ్స్ మరియు ఫోటోలు రాష్ట్ర స్థాయి పోటీల కోసం డీజీపీ కార్యాలయం, హైదరాబాద్ కు పంపబడతాయని తెలిపారు.పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం కమిషనరేట్ పరిధిలోని ప్రధాన కూడళ్ల వద్ద అమరవీరుల బ్యానర్లు ఏర్పాటు చేసి, ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.అక్టోబర్ 21న రామగుండం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో "పోలీస్ అమరవీరుల స్మృతి పరేడ్"తో పాటు "పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్. తెలిపారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం,కుల్కచర్ల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్ మాతృమూర్తి గుడాల బసమ్మ బుధవారం సాయంత్రం అనారోగ్య కారణాల వల్ల తుదిశ్వాస విడిచారు.ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి పూల మాల వేసి,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని వేడుకుంటూ కుటుంబ సభ్యులను కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్,బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి పరామర్శించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా,దోమ మండల అధ్యక్షులు మల్లేశ్,చాపల గూడెం మాజీ సర్పంచ్ లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట్ మండలంలో విస్తృతంగా

### పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 16 ) గురువారం పాపన్నపేట మండలంలో పొడిచిన పల్లి గ్రామంలోని ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్‌నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలని,దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారుగురువారం పాపన్నపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇందిరమ్మఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని... ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకి తెలిపారు తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని...కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు .కొనుగోలు కేంద్రాలలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే... తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను , గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియ ను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు.నాణ్యతగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని జిల్లా కలెక్టర్ అధికార ఆదేశించారు. పొడిచిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న వారికి బిల్లులు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, మునుగోడు): పి ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో పులిపాల్పుల కల్వపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నల్గొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం తేమ శాతం 17% ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులు మట్టి తాలు లేకుండా ధాన్యాన్ని విక్రయించి గ్రేడ్ ఏ" ధర రూ:లు 2389, సాధారణ 2369 మద్దతు ధర పొందాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పై పూటకో మాట.



మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 16: మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్ అధ్యక్షతన పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నాడు అని ఒకసారి రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధ్యమని ఓసారి పార్టీ పరంగా అని మరోసారి బిల్లుల ద్వారా ఇస్తామని ఇంకోసారి ఆర్డినెన్స్ అని ఒకాడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత అని ఇంకోనాడు.. జీవో ద్వారా అని మరో నాడు.. ఇట్ల ఒకే అంశంపై ఐదు విధాలుగా మాట్లాడటం కాంగ్రెస్ నేతలకే చెల్లుతుందని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై బి ఆర్ ఎస్ కే స్పష్టత ఉందని ,బీసీ శాఖ ఉండాలని కోరింది కేసీఆర్ అని గుర్తు చేశారు. పత్రిక సమావేశ కార్యక్రమంలో శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, శివంపేట మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## రాజీపేట నరేష్ ను సన్మానించిన

### తాజా మాజీ జెడ్పీటీసి పబ్బ మహేష్ గుప్త.

నంది అవార్డు అందుకున్నందుకు అభినందనలు.మరింత బాధ్యతగా మండలానికి సేవ చేయాలని సూచన. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 16: మెదక్ జిల్లా,మండల



కేంద్రమైన శివంపేట కు చెందిన రిపోర్టర్ రాజీపేట నరేష్ బంగారు నంది అవార్డు అందుకోవడం ఎంతో అభినందనీయమని మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అన్నారు.శివంపేట మండల అక్షర విజేత న్యూస్ పేపర్ విలేకర్ రాజీపేట నరేష్ ఇటీవలే మాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారకరామారావు కళా ప్రాంగణంలో తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, మరియు ఎమ్మెల్సీ దయాకర్ రావు దంపతుల చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్న శుభ సందర్భంగా గురువారం మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్త శాలువాలతో రాజీపేట నరేష్ ను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ మండల ప్రజలకు వార్తల పరంగా ఎన్నోరకాలుగా సేవలందిస్తున్న రాజీపేట నాగేష్ ఇలాంటి ఉత్తమ అవార్డు అందుకోవడం సంతోషకరమని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, ప్రతినిత్యం ఎన్నో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎనలేని కృషి చేసిన నరేష్ కు మ్యాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఉత్తమ అవార్డు అందించడం పట్ల సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.నంది అవార్డు రావడమంటేనే మనపై మరింత బాధ్యత పెరిగిందని భావించి ప్రజా సమస్యలు, ప్రజల అవసరాల గురించి మరిన్ని వార్త కథనాలను రాయాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకుని శివంపేట మండలానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, స్థానిక గ్రామ తాజామాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ రాజి పేట పద్మ వెంకటేశ్వర్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ భాసంపల్లి రామా గౌడ్, గ్రామ బిరాస అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, మరియు పబ్బా మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం.





అందజేసిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 16:మెదక్ జిల్లా.శివంపేట మండల భిక్య తాండ గ్రామపంచాయతీ ధనవత్ ధన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు మరియు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. గ్రామ పంచాయతీ బిక్యా తాండ, నాను తాండ లో గుగులత్ హరి సింగ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5,000 రూపాయలు మరియు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు సుశీల సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్ నాయక్, హనుమంతు, విట్టల్,లక్ష్మణ్, బీక్య తాండ, మాజీ వార్డ్ మెంబర్ కిషన్, కోల పింక్, యువ నాయకులు రాజేందర్, రాజు, బీక్య, దుర్గ, జై సింగ్ బాల్ సింగ్, చందర్, కున్య ,సాల్యు డి సురేష్ ,రవీందర్, సామ్య,సాక్రియ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మరోబిసి ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:తెలంగాణ రాష్ట్రంలో మరో బీసీ ఉద్యమానికి ప్రజలు సిద్ధం



కావలసిన సమయం ఆసన్నమైనదని బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బిసి జెఎసి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ బిసి బంద్ ఫర్ జస్టిస్ 18 వ తారీకు తలపెట్టిన కార్యక్రమాన్ని సూర్యాపేట పట్టణంలో వివిధ పాఠశాలలు కళాశాలల యాజమాన్యాలు, వ్యాపారస్తులు కార్మిక లోకం ,సబ్బండ వర్గాల ప్రజలందరూ స్వచ్ఛందంగా అందరూ ఈ బందుకు సహకరించి మరొక్కసారి బీసీల ఐక్యత చాటాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆనాడు కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని ప్రగల్భాలు పలికి నేడు బీసీలకు మొండి చేయి చూపిన దాఖలాలు కనిపిస్తున్నయన్నారు. చట్టబద్దతకు లోబడి చేయాల్సిన చట్టాలని వారికి నచ్చిన రీతిలో జీ ఓ నెంబర్ 9 ని తీసుక వచ్చిన వారి యొక్క రాజకీయ స్వలాభం కోసమే తప్ప వెనకబడినటువంటి బీసీ వర్గాల ప్రజల కోసం కాదు అనేది ఈ సందర్భంగా తేట తెల్ల మైందని తెలిపారు. రాష్ట్రంలో ఉండబడిన బీసీ వర్గాల ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వ మెడలు వంచాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పై ఉందనేని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈసకాలం ఊసరవెల్లి రంగులు మార్చినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెబుతూ కాలం వెళ్లదీసి,డంపుడు కాలం రోజు వరకు బీసీలను మభ్యపెడుతూ రోడ్డున పడేసిందని అన్నారు .బిసి లను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి కాలం చెల్లిందనేది చెప్పవచ్చు అని,రానున్న రోజులలో రాష్ట్రంలో మరో బీసీ ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలని అన్నారు. ఏదైతే రాష్ట్రం కోసం బరితెగించి బడిసెలు పట్టుకొని కొట్లాడినామో,సబ్బండ వర్గాల యొక్క ఐక్యతను కూడగొట్టి బీసీల రిజర్వేషన్లపై మళ్లీ పోరుబాట పట్టడానికి ఈ బీసీ బిడ్డలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై బంద్ కు ప్రకటించడం జరిగినదని, ఆ బంద్ కు బీసీ జేఏసీ సూర్యాపేట పక్షాన పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు బైరోజు మదనాచారి, ముత్యం ,నాగేంద్రబాబు సాయి, శివ, మనోజ్, దీక్షిత్, దిలీప్ నాయక్ ,ఉమేష్, చంద్రమోహన్ ,సన్నీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద కుటుంబానికి 20,000 ఆర్థిక సాయం.. సల్ల నరసింహ యాదవ్



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టూ డే హైదరాబాద్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13 డివిజన్ దేవేందర్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు, భవన నిర్మాణ కార్మిక శాఖ అధ్యక్షులు సల్ల నరసింహ యాదవ్ మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ ఎఫ్ బి ఎఫ్) కింద దరిద్రరేఖ దిగువన ఉన్న కుటుంబానికి ఇంటి పెద్ద చనిపోతే వారి కుటుంబానికి ఒక ఆసరాగా ఎన్ ఎఫ్ బి ఎఫ్ ద్వారా 20వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నది. ఈ పథకానికి ఎవరెవరు అర్హులు అంటే(1) 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య కుటుంబ పెద్ద మరణిస్తే కుటుంబాన్ని పోషించే బాధ్యత బాధిత మహిళకు 20వేల ఆర్థిక సహాయం అందిస్తుంది. -ఈ స్కీమ్ ను అప్లై చేయడానికి కావలసిన డాక్యుమెంట్స్ ఏంటంటే చనిపోయిన వ్యక్తి 12 /4/ 2017 తర్వాత చనిపోయి ఉండాలి మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్, రేషన్ కార్డు జతపరచవలసి ఉంటుంది.- సంవత్సరం ఆదాయము 60 వేల లోపు ఉండాలి ఏ ఇంతకుముందు ఆపద్బంధు పథకం కింద ప్రయోజనం పొంది ఉండకూడదు.- పైన చూపిన విధంగా ఉన్నవారు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని తెలియని వారందరికీ తెలియజేయగలరని,ఈ పథకాన్ని అర్హులైన వారందరూ ఈ పథకాన్ని వినియోగించుకోగలరని అన్నారు

## కే. నరసింహాచారి చారిటబుల్ ట్రస్ట్ పాలకొండ మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో పేద విద్యార్థికి ఆర్థిక చేయూత:




గండీడ్ అక్టోబర్ 16 ప్రజా గొంతుక న్యూస్ కే.నరసింహ చారి చారిటబుల్ ట్రస్ట్ నుండి పాలకొండ గ్రామానికి చెందిన ఆంజనేయులు, లక్ష్మి దంపతుల కూతురు అఖిల ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ సీటు పొందింది కానీ కుటుంబానికి పరిస్థితి వల్ల 40 వేల ఫీజు చెల్లించలేక జైన్ కాలేదు ఈ విషయం తెలిసిన ట్రస్ట్ చైర్మన్స్ కే. గిరిధర్ చారి మరియు కే నరేందర్ చారి విద్యార్థికి కళాశాల ఫీజు కొరకు 20000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాసు, బీసీ విద్యార్థి సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్, వినయ్, నరేష్ ,లక్ష్మణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## పోషణ మాసంలో పాల్గొన్న. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి. కరుణాకర్.గురువారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మహిళా మరియు శిశు అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు ఈ పోషక మాసం కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. గురువారం కలెక్టరేట్లో నిర్వహించిన పోషకమాసం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం రోజూ తినే ఆహారంలో చక్కెర, ఆయిల్ మరియు ఉప్పు స్థాయిలను తగ్గించి వాడుకోవాలని సూచించారు. అంగన్వాడిలలో నిర్వహించే సామాజిక వేడుకలను మరింత బలోపేతంగా నిర్వహించాలని సూచించారు. వీటి ద్వారా కమ్యూనిటీలో అవగాహన తీసుకురాగలమని చెప్పారు. క్షేత్రస్థాయిలో గర్భిణీలకు , బాలింతకు అంగన్వాడి కేంద్రం కేంద్రాలలో సరైన పోషక పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని సూచించారు. జిల్లాలో లోప పోషణ స్థాయిని తగ్గించాలని ఈ కార్యక్రమంలో తెలిపారు. జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం రెగ్యులర్ గా అందించి గర్భిణీస్త్రీలు, బాలింతలలో ఎనీమియా తగ్గించి అనీమియా రహిత భారత్ గా మార్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ గారి చేతుల మీదుగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నపాసన నిర్వహించడం జరిగింది. అనంతరం ఆరోగ్యలక్ష్మిలో రెగ్యులర్ అటెండెన్స్ ఉన్న గర్భిణీకి, నార్మల్ డెలివరీ అయి పూర్తి ఆరోగ్యంగా ఉన్న చిన్నారులకు కలెక్టర్ చేతుల మీదగా బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో చిల్డ్రన్ హోమ్ చిన్నారుల నృత్య ప్రదర్శన అలరించింది. కార్యక్రమం చివరలో అంగన్వాడి టీచర్ల చేత నిర్వహించబడిన పోషకాహార ప్రదర్శనను జిల్లా కలెక్టర్ వీక్షించారు మరియు ఈ పోషకాహారాలను జిల్లా కలెక్టర్ రుచి చూసారు. ఈ పోషకాహార ప్రదర్శనలో చిరుధాన్యాలతో చేసిన పోషకాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ప్రోగ్రాం ఆఫీసర్ యమిమ, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, సీడీపిఓ లు, అంగన్వాడీ సువర్వైజర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.



## పెండింగ్ ఫామ్ 6,7,8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఎలక్షన్ సిఇఓ సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు

ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి కామారెడ్డి. కరుణాకర్ గురువారం హైదరాబాద్ నుండి సిఇఓ తెలంగాణ జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెండింగ్ లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, బిఎల్ఓ లకు గుర్తింపు కార్డుల పంపిణీ, నూతన ఓటర్లకు ఎపిక్ కార్డ్ ల పంపిణీ, 100 సంవత్సరాల పై బడిన ఓటర్ల పరిశీలన చెయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలోనీ బిఎల్ఓ లకు ఐడి కార్డ్ ల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, నూతన ఎపిక్ కార్డులను పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, ఫామ్ 6,7,8 ల డిస్పోజల్ జిల్లాలో 259 మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరిస్తున్నామని, 100 సంవత్సరంపైబడి 106 మంది జిల్లాలో ఉన్నారని, వారిలో చనిపోయిన వారి గుర్తింపు మరియు మిగతా వారి వయస్సు ధృవీకరణను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, డిఆర్ఓ మధు మోహన్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## రంగధాముని పల్లె గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 16 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రంగాధమునిపల్లి గ్రామంలో పశువుల గాలికుంటు వ్యాధిపై పశు వైద్యాధికారి.డాక్టర్ డీ రవీందర్ బివిఎస్సి.ఎహెచ్ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామం లోని పశువులకి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసారుఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ డీ రవీందర్ మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి ఒక అంటువ్యాధి ,ఇది పికర్నా వైరస్ వల్ల సోకుతుంది. ఈ వ్యాధి సోకడం వల్ల మరణాల శాతం తక్కువ అయినప్పటికీ పశువుల్లో ఉత్పదాకా శక్తి, పునరుత్పత్తి సమర్థ్యం తగ్గిపోవడమే కాకుండా పాడి రైతులు తీవ్రంగా ఆర్థిక నష్టం చూస్తారు.తీవ్రమైన జ్వరం వచ్చి పశువులు నీరసించిపోతాయి .నోట్లో మరియు గిట్టల మధ్యల బొబ్బలు ఏర్పడి అవి 24 గంటలలో చితికిపోయి పొక్కులు పుండ్లు గా మారి నొప్పివలన పశువులు మేత మరియు నీరు తీసుకోక నీరసం వచ్చి చనిపోతాయి .నోటి నుండి చోంగ కారుతుంది .పాల దిగుబడి గననీయంగా తగ్గిపోతుంది .గిట్టలలో పుండ్ల వలన ఎద్దులు వ్యవసాయ పనులు చేయలేవు. .వ్యాధి సోకిన ఆవులు ,గేదెల పాలు తాగిన దూడలు మరణించే అవకాశం ఉంది కావున రైతులు .పశువుల పాక ని శుభ్రంగా ఉంచాలి 4 నెలలు దాటిన దూడలకు పెద్ద పశువులకి చుడి పశువులకి ఏడాదికి రెండుసార్లు అనగా 6నెలలకి ఒకసారి గలీకుంటువ్యాధినివారణ టీకాలు ఇప్పించాలి. అని తెలిపారు ఈ కార్యక్రమంలోపశు వైద్య సిబ్బంది రాజశ్రీ వి ఏ రవీందర్ వి ఏ పబ్బ నర్సయ్య ఓఎస్ నిశాంత్ ఓఎస్ రైతులు తదితరులు పాల్గొన్నారు



## క్యాట్ ఒలింపియాడ్ లెవల్,1లో ప్రతిభ కనబరిచిన,చైతన్య కరికులం విద్యార్థులు:

సత్తుపల్లి అక్టోబర్ 16, ప్రజా గొంతుక న్యూస్ :క్యాట్ ఒలింపియాడ్ లెవల్,1లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు.స్థానిక సత్తుపల్లి విద్యాలయం.శ్రీ చైతన్య కరికులం పాఠశాలలో 2025,26 విద్యా సంవత్సరానికి గాను 6, 7, 8 తరగతులు చదువుతున్న మొత్తం 83మంది విద్యార్థులలో 37మంది విద్యార్థులు నేషనల్ లెవల్ టాలెంట్ ఎగ్జామ్‌లో వివిధ విభాగాలలో ఉత్తీర్ణత సాధించారు.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మానేజ్‌మెంట్ సర్టిఫికేట్లు మరియు మెడల్స్‌ను బహూకరించి అభినందనలు తెలిపారు.అలాగే లెవల్2లో,కూడా మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, హై స్కూల్ డీన్, సి,ఇన్‌చార్జ్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులకు సూచనలు అందించి, వారిని అభినందించారు.




## నల్లమల్ల విద్యార్థినికి గోల్డ్ మెడల్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నల్లమల ప్రాంతంలోని లింగాల మండలానికి చెందిన విద్యార్థిని పాలమూరు యూనివర్సిటీలో బిఏ లో టాపర్ గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం శాయిన్ పేట గ్రామానికి చెందిన పిట్టల సరస్వతి, స్వామిల కూతురు హిమబిందు బిఏ లో పాలమూరు యూనివర్సిటీ లో టాపర్ గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. గురువారం యూనివర్సిటీలో జరిగిన నాలుగవ స్నాతకోత్సవ సభలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నుండి గోల్డ్ మెడల్ అందుకుంది. నల్లమల్ల ప్రాంత విద్యార్థిని కి గోల్డ్ మెడల్ అందడం పట్ల కుటుంబ సభ్యులు శేఖర్, తిరుపతయ్య, మధు, మల్లేష్ , రాజు, సత్యం, బాలరాజు, బాలయ్య, రేనయ్య ల తో పాటు ఈ ప్రాంత ప్రజలు అభినందనలు తెలిపారు.

## రక్తదాన శిబిరం ను విజయవంతం చేయండి:-



ఎస్ ఐ పొదిలి వెంకన్న... ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్:- పోలీస్ అమర వీరులు దినోత్సవం సందర్భంగా బోనకల్ పోలీస్ వారి సహకారం తో ఆశ్రయసేవా సొసైటీ ఆధ్వర్యం తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కొరకు 18వ తేదీ శనివారం నాడు.కటకం శ్రీనివాసరావు కాంప్లెక్స్ నందు ఎంపీడీఓ దగ్గర ఖమ్మం రోడ్ బోనకల్ నందుఏర్పాటు చేస్తున్న రక్త దాన శిబిరం ను విజయవంతం చేయగలరని బోనకల్ ఎస్ ఐ పొదిలి వెంకన్న అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కు ప్రతి15రోజులకు ఒక సారి రక్త మార్పిడి చేయాల్సి వస్తుంది, అలా మార్పిడి చేయలేని పక్షం లో చిన్నారులు చనిపోయే ప్రమాదం ఉన్నది కాబట్టి ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథం తో రక్త దానం చేసి చిన్నారులకు జీవితాన్ని ప్రసాదించాలని.మండలం లోని అన్ని గ్రామాల యువత పాల్గొని రక్త దానం చేసి ఈ కార్యక్రమం ను విజయవంతం చేయగలరని ఆయన అన్నారు.



## నత్త నడకన మల్లాపురం వెళ్లేదారి కంకలవాగు బ్రిడ్జి పనులు

వెంకటాపురం అక్టోబర్ (16) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండల కేంద్రంలో,గత రెండు సంవత్సరాలు నుండి కంకలవాకు బ్రిడ్జి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులను గత రెండు సంవత్సరం నుంచి నిలిపివేయడం జరిగింది. కారణాలు ఏవైనా కానీ ప్రజలకి గత రెండు సంవత్సరాల నుండి రాకపోకలు చాలా దుర్భరంగా మారాయి. వాహనాలు పోవడానికి ఇబ్బందిగా మారింది. వ్యవసాయదారులు కూలీలు నడుముల లోతు నీళ్లలో నుంచి దాటవలసిన పరిస్థితి ఇదిలా ఉండగా కర్రవాని గుప్ప మల్లాపురం పాలెం ప్రాజెక్టుకు వెళ్ళు ప్రధాన రహదారి గత రెండు సంవత్సరాల నుంచి ఈ విధంగా ఉంటే వాళ్లు ఎన్ని ఇబ్బందులు పడుతుంటారు. అనేది మీకు తెలియదా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు, కాంట్రాక్టర్ ని ప్రశ్నిస్తే నిధుల విడుదల కాలేదు నన్నేం చేయమంటారు. నిధులు విడుదల చేయండి పని పూర్తి చేస్తాను. అని బహాటంగానే చెప్తున్నారు. మాకు అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు అని చెప్తున్నారు. ఇలా ఎన్ని రోజులు రైతులు అవస్థలు పడాలి గవర్నమెంట్ ఇకనైనా నిధులు మంజూరు చేసి ఆ పనులని వేగవంతం చేసి బ్రిడ్జి నిర్మించే విధంగా కృషి చేయాలని ప్రజలు వేడుకుంటున్నాను అధికారులను అడిగిన నిర్లక్ష్య సమాధానం తప్ప పూర్తయ్యే విధంగా ఏం చర్యలు తీసుకోవడం లేదు. ఓ కలెక్టర్ సారు ఇకనైనా మా ఇబ్బందులు చూసి పరిష్కరించండి.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం17అక్టోబర్2025




## ఇందిరా డైరీ పాడి గేదెలను పరిశీలించిన ఖమ్మం జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధకశాఖఅధికారి

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరా డైరీ పథకం ద్వారా ఇచ్చిన పాడి గేదెలను బోనకల్ మండల పరిధిలోగల బోనకల్ రాయన్నపేట గ్రామాలలోని లబ్ధిదారులను ఖమ్మం జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధకశాఖ అధికారి బోడేపూడి శ్రీనివాసరావు పరిశీలించినారు.అలాగే వాటి పోషణ పాల దిగుబడి గురించి లబ్ధి పొందిన గేదెల యజమానులకు తగు సూచనలు చేశారు.వాటి యొక్క ఆరోగ్యం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలో జరుగుతున్న ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాల్సిందిగా లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోనకల్ మండలంలో పనిచేయుచున్న డాక్టర్ వై. అన్వేష్ డాక్టర్ యు.శ్రీహరి ఎప్పటికప్పుడు పరిశీలించి వాటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోగలరని చెప్పడం జరిగినది.వాటికి ఏమైనా ఇబ్బంది ఉంటే వెంటనే డాక్టర్లకు తెలియజేయవలసిందిగా లబ్ధిదారులకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గోపాల్ రావు నాగేంద్ర కుమార్ రవికృష్ణ వెంకటనారాయణ శ్రీకాంత్ చిన్నయ్య మరియు గోపాల మిత్రులు పాల్గొన్నారు.



## గొల్లపెల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.

జగిత్యాల జిల్లా అక్టోబర్ 16 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.సత్యప్రసాద్ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తుల ను పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు అనంతరం పలు రికార్డులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, గొల్లపెల్లి మండల తహసిల్దార్ ఎండి మాజీద్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ప్రాథమిక పాఠశాల చెల్లాపూర్ ప్రధానోపాధ్యాయులు పిఎస్ హెచ్ ఎంఎ జిల్లా అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలను ఎఫ్ఎల్ ఎన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇస్తూ ప్రభుత్వం జారీచేసిన జీవో కు విద్యాశాఖ అధికారులకు, ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల చెల్లాపూర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు,దస్తయ్య పాల్గొనడం జరిగింది.




## పెండింగ్ ఫామ్ 6,7,8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఎలక్షన్ సిఇఓ సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు

ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి. కరుణాకర్ గురువారం హైదరాబాద్ నుండి సిఇఓ తెలంగాణ జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెండింగ్ లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, బిఎల్ఓ లకు గుర్తింపు కార్డుల పంపిణీ, నూతన ఓటర్లకు ఎపిక్ కార్డ్ ల పంపిణీ, 100 సంవత్సరాల పై బడిన ఓటర్ల పరిశీలన చెయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలోనీ బిఎల్ఓ లకు ఐడి కార్డ్ ల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, నూతన ఎపిక్ కార్డులను పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, ఫామ్ 6,7,8 ల డిస్పోజల్ జిల్లాలో 259 మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరిస్తున్నామని, 100 సంవత్సరంపైబడి 106 మంది జిల్లాలో ఉన్నారని, వారిలో చనిపోయిన వారి గుర్తింపు మరియు మిగతా వారి వయస్సు ధృవీకరణను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, డిఆర్ఓ మధు మోహన్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ లో కాంగ్రెస్ పార్టీ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 ( ప్రజా గొంతుక ) ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధ్యక్షుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమావేశం బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏఐసీసీ అబ్జర్వర్ డా.అంజలి నింబాల్కర్, టీపీసీసీ అబ్జర్వర్ సింగాపురం ఇందిర లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ..... ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు కార్యకర్తల మనోభావాల మేరకు జిల్లా అధ్యక్షుల ఎంపిక చెయ్యడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అని తెలిపారు.అదే విధంగా కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేసి రానున్న రోజులలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి , మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, బొంగునూరి కిషోర్ రెడ్డి, కందడి శివా రెడ్డి,అవిజే జేమ్స్, దమ్మని శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 18న బంద్ ను జయప్రదం చేయండి

వలిగొండ అక్టోబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి ఈనెల 18న బీసీల బందును విజయవంతం చేయాలని గురువారం వలిగొండ మండల కేంద్రంలో బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షతన అఖిలపక్షం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సందర్భంగా సాయిని యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అమలుతోనే ఎన్నికలకు వెళ్లాలని ఆయన అన్నారు బందుకు ప్రజలు వ్యాపారులు సహకరించాలని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి చెరుకు శివయ్య బోళ్ల శ్రీనివాస్ సిర్పంగి స్వామి. బొడిగె సుదర్శన్ కాసుల వెంకన్న కొండూరు భాస్కర్ గర్దాసు నరసింహ సుక్క శ్రీకాంత్ చిలుగురి సత్తిరెడ్డి. దుబ్బ దానయ్య సాయికుమార్ మహేష్ బత్తిని బిక్షపతి పల్లెర్ల రామచందర్ శీలం స్వామి తదితరులు పాల్గొన్నారు



## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసిన మాదిరి ప్రిథ్వీరాజ్

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 16 పటాన్చెరు పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో చిన్నారుల కోసం నిర్వహించిన ఫీల్డ్ ట్రిప్ లో విద్యార్థులు సేంద్రియ వ్యవసాయం పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది పటాన్చెరు పట్టణంలోని జె పి ఫార్మ్ లో ఈ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రిథ్వీరాజ్ సమక్షంలో విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత సేంద్రియ ఎరువుల వినియోగం పంటల పెంపకం విధానాల గురించి వివరణాత్మకంగా తెలియజేయడం జరిగింది చిన్నారులు స్వయంగా పంట పొలాలను సందర్శించి వరి పంట కూరగాయ పంటలు కొబ్బరి చెట్లు టేకు చెట్లు జామ చెట్లు మామిడి చెట్లు ఉసిరికాయ నిమ్మకాయ మునక్కాయ పాలకూర తమలపాకు మొదలగునవి సేంద్రియ పంటలు ఎలా పండుతాయో నేర్చుకున్నారు ఇలాంటి ఫీల్డ్ ట్రిప్స్ పిల్లల్లో ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించడమే కాకుండా సుస్థిర వ్యవసాయం వైపు కొత్త తరం దృష్టిని మలుస్తాయని ప్రిథ్వీరాజ్ అన్నారు

## కండక్టర్ దర్శి సైదులు ఆకస్మిక మృతి

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన దర్శి చిన్న పుల్లయ్య(లేటు) – బుచ్చమ్మ దంపతుల పెద్ద కుమారుడు దర్శి సైదులు టీఎస్ ఆర్టీసీలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పటిలాగే ఈరోజు కూడా భద్రాచలం నుండి వెంకటాపురం వెళుతున్న ఆర్టీసీ బస్సులో టికెట్స్ కొడుతుండగా





దుమ్మగూడెం మండలం ముల్కపాడు రాగానే కండక్టర్ సైదులకు అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ రావడం జరిగింది. బస్సులోనీ ప్రయాణికుల సహాయంతో ముల్కపాడు లోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కొరకు భద్రాచలం తీసుకెళ్లాలని సూచించడం జరిగింది. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో దర్శి సైదులు తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న భార్య లక్ష్మి సైదులు అన్నదమ్ములు తల్లి బంధుమిత్రులు శోక సముద్రంలో మునిగిపోయారు. ఒక్కసారిగా వంగవీడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## మానవత్వం చాటుకున్న ఎంచ గూడ గ్రామస్తులులి

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 16 అక్టోబర్ 2025. చిన్నారి రితిక్ కుటుంబానికి అండగా నిలిచిన ఎంచ గూడ గ్రామం. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఎంచగూడెం గ్రామంలో ఇటీవల బహిర్భూమికి వెళ్లిన చిన్నారుల మృత్యువాత – విషాద సంఘటన అందరినీ కలచివేసింది. దసరా పండుగ కోసం అమ్మమ్మ, బాపమ్మ ఇంటికి వచ్చిన ఇద్దరు చిన్నారులు ు రితిక్ (ఇటికాల సతీష్ %–%స్వాతి దంపతుల కుమారుడు), జతిన్ – సతీష్ (నర్సయ్య) సోదరి అనిత%–%శ్రీనివాస్ దంపతుల కుమారుడు) ు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఘటన గ్రామమంతా శోకసంద్రంలో ముంచింది.మొన్నటి వరకు నవ్వులు చిందించిన ఇద్దరు చిన్నారులు, క్షణాల్లో ప్రాణాలు కోల్పోవడం అందరినీ కన్నీళ్లలో ముంచింది. కుటుంబం తీవ్ర ఆవేదనలో ఉండగా, గ్రామస్తులు మానవతా దృక్పథంతో, కుటుంబానికి చేయూత అందించారు.కుటుంబం ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యంలో, గ్రామ పెద్దలు, మహిళలు, యువత కలిసి రూపాయలు 31,674 లను సేకరించి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ యువకుడు బండి రంజిత్ నేతృత్వం వహించారు. వయసులో చిన్నవాడైనా, పెద్ద మనసుతో ఆయన ఇచ్చిన ఒక్క పిలుపుతో , గ్రామస్తులు స్పందించి, విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. సమాజం కోసం, గ్రామం కోసం కష్టపడి పనిచేస్తున్న రంజిత్ ను ప్రేరణగా తీసుకోవాలని, గ్రామ పెద్దలు వివరించారుఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు ఐక్యంగా పాల్గొని, రితిక్ కుటుంబానికి అండగా నిలిచారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బాకీ కార్డు పేరిట బీఆర్ఎస్ నాటకాలు హాస్యాస్పదం



జగిత్యాల జిల్లా అక్టోబర్ 16 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోమీడియాతో మాట్లాడిన రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు."పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీని సైతం పూర్తిగా అమలు చేయలేకపోయింది.ఇప్పుడు 'బాకీ కార్డు' పేరుతో ప్రజల మధ్యకు రావడం సిగ్గుచేటు విషయం" అని మంత్రి ధ్వజమెత్తారు."పదేళ్ల పాలనలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఎన్ని నెరవేర్చారో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు బహిరంగ చర్చకు రావాలి.తేదీ, సమయం వారే చెప్పలి మేము సిద్ధమే" అని అడ్లూరి సవాల్ విసిరరూ "ప్రజల కష్టంతో నిండిన రాష్ట్రాన్ని అప్పుల బాట పట్టించి,ఇప్పుడు ప్రజలే మోసపోయినట్లు నటించడం హాస్యాస్పదం.ఈసారి ప్రజలే తీర్పు చెప్పి నిజమైన బాకీ తీర్చేస్తారు" అన్నారు. "బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి కాదు, ప్రచారానికి ప్రభుత్వ ఖజాన నుండి కోట్ల రూపాయలు ఖర్చు చేశారు.ప్రజల పన్నులతో కేటీఆర్ టిఆర్ఎస్ పార్టీని నడిపారు.ఇప్పుడు రుణాల మడుగులోకి నెట్టిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే బాధ్యతముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంది" అని అన్నారు."ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇరవై నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోంది.ప్రజల విశ్వాసమే మా బలం.ప్రజల మద్దతుతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం" అని మంత్రి తెలిపారు. "ధర్మపురి లొ అభివృద్ధి పనులకు వేగం వచ్చింది.డిగ్రీ కళాశాల జీఓ త్వరలో వస్తుంది.గోదావరిలో మురుగునీరు కలవకుండా రూ.17 కోట్లతోసీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు జరుగుతోంది." "రోళ్లవాగు ప్రాజెక్టు పనులు ఇరిగేషన్, ఫారెస్ట్ శాఖల మధ్య సమన్వయ లోపంతో నిలిచిపోయాయి.త్వరలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో సమీక్ష నిర్వహించనున్నాం." "ధర్మపురికి బస్‌డిపో, పాలిటెక్నిక్ కళాశాలలు త్వరలో ఏర్పాటు కానున్నాయి.నేరెళ్ల వద్ద రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ కళాశాల నిర్మాణానికిడిప్యూటీ సీఎం చేతులమీదుగా భూమిపూజ జరగనుంది.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ బిల్లులను పరిష్కరించేందుకుఎస్సీ%-%ఎస్టీ శాఖలకు అత్యవసర నిధుల కింద రూ.60 కోట్లు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. "గత ప్రభుత్వంలో లిఫ్టులకు నిధులు ఇవ్వక కాంట్రాక్టర్లకు ఇబ్బందులు కలిగించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.82 లక్షల బిల్లులు మంజూరు చేసింది" అని పేర్కొన్నారు.నియోజకవర్గంలో సాగునీటి కోసం అక్సాయి పల్లె రిజర్వాయర్ మరియు స్తంభంపల్లి చెరువు పనులు పూర్తి చేస్తామన్నరు."2027 గోదావరి పుష్కరాలు తెలంగాణ చరిత్రలో విశిష్టంగా నిలవనున్నాయి.ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు.పుష్కరాల అభివృద్ధి పనులపై అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల సూచనలు స్వాగతిస్తామని మంత్రి తెలిపారూ

# బీసీ రిజర్వేషన్‌కొరకుజరిగేబంద్‌నుజయప్రదం చేయండి




కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 ( ప్రజా గొంతుక ) అక్టోబర్ 18న బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంధును జగద్గిరిగుట్ట కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ అధ్యక్షత వహించగా బీసీ సంఘాల నాయకులు పాల్గొని బీసీ రిజర్వేషన్లు అమలు కొరకు, చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని, పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదింప చేయాలని ఈ నెల 18న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట ప్రాంతంలో కూడా బందును జయప్రదం చేయాలని ప్రజలను స్థానిక వ్యాపారవేత్తలకు విజ్ఞప్తి చేసారు.అనేక సంవత్సరాలుగా అనేక బీసీ సంఘాలు కొట్లాడుతున్నప్పటికీ నేడు ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో నెంబర్ 9 అమలు చేయాలని గవర్నర్ వెంటనే బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపించాలని లేనిపక్షంలో ఇక్కడ జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందని గవర్నర్ వెంటనే రాష్ట్రపతికి పంపించి ఆర్టికల్ 9 లో చేర్చి బీసీ బిల్లును ఆమోదింప చేసుకోవడానికి ఇప్పటికైనా బీసీలందరూ రాజకీయాలకతీతంగా ఒక్కటై 18న జరిగేటువంటి రాష్ట్రవ్యాప్త బంధనం జయప్రదం చేస్తే ఖచ్చితంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దిగిరాక తప్పదని బంద్ ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు బీసీల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఉమా మహేష్, జిల్లా నాయకులు స్వామి, శ్రీనివాస్, బీసీ నాయకులు సాయికుమార్ పంతుల, నందగిరి సతీష్, పద్మశాలి సంఘం నాయకులు పల్లె దత్తాత్రేయ, మాయకోటి ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్, రాష్ట్ర నాయకురాలు రజిత పటేల్, సదానంద్, జానకిరామ్, వేణుగోపాల్, యాదవ సంఘం అధ్యక్షుడు గండి రాజు యాదవ్, శ్రీనివాస్ చారి, కృష్ణ,రజక సంఘం నాయకుడు నరసింహులు,దళిత సంఘం నాయకులు కొమ్మువెంకటేష్,దొరవి బాబు,ఏఐటీయూసీ నాయకులు హరినాథ్ రావు, సుంకి రెడ్డి, జంబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు ప్రజాపాలనలో జిల్లా అధ్యక్ష పదవిపై కార్యకర్తల అభిప్రాయ సేకరణ...- పాల్గొన్న హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు- ఉత్సాహంగా జరిగిన కార్యక్రమం.సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకొచ్చిందని కర్ణాటక రాష్ట్ర హంగల్ శాసన సభ్యుడు మానే శ్రీనివాస్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ,టీపీసీసి పరిశీలకులు మ్యాడం బాలకృష్ణ మీడియా సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గతాని కంటే బిన్నంగా ఈ సారి జిల్లా అధ్యక్షుల ఎంపికను వార్డు,గ్రామం,మండల,నియోజక వర్గ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకొని జిల్లా అధ్యక్షున్నీ ఎన్నుకోవడం జరుగుతుందని,దేశంలోనీ ఐదు రాష్ట్రాల్లో పూర్తి చేసుకొని దక్షిణ భారతదేశంలోనీ తెలంగాణకు ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చామని,జిల్లాల వారిగా పరిశీలకులు నాయకుల అభిప్రాయాలు తీసుకుంటున్నమని,ప్రజల మధ్య ఉండి ప్రజలతో మమేకమయ్యే నాయకులకు అవకాశం దక్కుతుందని,రాబోయే రోజుల్లో జిల్లా అధ్యక్షులకే కాదు మండల నాయకులను కూడా ఇదే విధంగా ఎన్నుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పేకాట రైడ్‌లో 5 మందిని అదుపులోకి ... ఎస్సై దీకొండ రమేష్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం, పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొలనూరు గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో పోత్కపల్లి పోలీసులు రైడ్ నిర్వహించారు. ఈ చర్యలో 05 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ. 3,050/- నగదు, పేక పత్తలు స్వాధీనం చేసుకున్నారు. పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పోత్కపల్లి ఎస్సై రమేష్ మాట్లాడుతూ,, గ్రామాల్లో పేకాటలు, కోడి పందాలు, ఆన్లైన్ బెట్టింగ్లు, క్రికెట్ బెట్టింగ్, బహిరంగ ప్రదేశాల్లో జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు ఎవరు నిర్వహిస్తే అయినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, వీలైనంత త్వరగా సమాచారం అందించమని కోరారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్పడిన వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమాచారం అందించిన వారిలో ఎవరి గుర్తింపు గోప్యంగా ఉంచబడుతుందని కూడా ఎస్సై రమేష్ స్పష్టత ఇచ్చారు.ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు చూసిన వెంటనే పోత్కపల్లి ఎస్సై ఫోన్ నం. 8712656514 కు సంప్రదించాలని కోరుకుంటున్నాము. ప్రజల సౌభాగ్యానికి, గ్రామాల శాంతి మరియు చట్ట పరిరక్షణకు మీ సహకారం అత్యంత అవసరం అని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లనుపరిశీలించినపీడీ



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల పరిధిలోని కామన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను హౌసింగ్ పీడీ దశరథ్ సింగ్ రాథోడ్ పరిశీలించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తొందరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలోడిఇ సయ్యద్ ముక్రం బాబా,ఎంపీడీవో రామకృష్ణ నాయక్,డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్. ఆంజనేయులు ముదిరాజ్,సెక్రటరీ గోపాల్ నాయక్,స్థానిక అధ్యక్షులు మోర వెంకటయ్య,మల్లేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## 18 వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కి

# భీమారం మండల బీసీ సంఘాల ఐఖ్య వేదిక సంపూర్ణ మద్దతు




భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: కేంద్రంలో బీసీ సంఘాల ఐక్యవేదిక సదస్సులో అగ్రవర్ణాలు చేస్తున్న కుట్రలో భాగంగా బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టులో వ్యతిరేకంగా కేసు వేయటం వల్ల,తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ జెఎసి రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన బంద్ నేపథ్యంలో భాగంగా భీమారం మండల బీసీ కుల సంఘాల ఐఖ్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని బీసీ కుల సంఘాల వారు పాల్గొని కేంద్ర రాష్ట్రం ప్రభుత్వాలు బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం కార్యాచరణ ప్రణాళిక చేసుకోవడం జరిగింది 18వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కి భీమారం మండల బీసీ సంఘాల ఐక్యవేదిక తరపున సంపూర్ణ మద్దతు తెలియజేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమారం మండలంలోని అన్ని గ్రామాల నుండి బీసీ కుల సంఘాలు హాజరయ్యారు.

# చిల్పూర్ మండల వడ్డెర సంఘం అధ్యక్షుడిగా శివరాత్రి శంకర్



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:హనుమకొండ జిల్లా చిల్పూర్ మండలం తెలంగాణ వడ్డెర సంఘం చార్జిబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు చిల్పూర్ మండల వడ్డెర సంఘం అధ్యక్షుడిగా శివరాత్రి శంకర్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన అధ్యక్షుడు అయిలమల్లు కి హృదయపూర్వక కృతజ్ఞతలు. వడ్డెర కుల అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లపు వెంకటేశు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లపు మల్లికార్జున కి కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లగుట్ట గ్రామ అధ్యక్షుడు శివరాత్రి కుమార్, రాంపూర్ గ్రామ అధ్యక్షుడు పల్ల సమ్మయ్య తదితర వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు...

# 18 తారీకు రోజున సంపూర్ణ బంధకు బీసీ విద్యార్థి సంఘాలు



గండీడ్ అక్టోబర్ 16 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 18 తారీకు రోజున తెలంగాణ సంపూర్ణ బంధును ప్రకటించడం జరిగింది. పార్టీలకతీతంగా అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో 42 శాతం రాజకీయంగా విద్యాపరంగా ప్రకటించేదాకా ఉద్యమం ఆగకుండా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తూ బందుకు పిలుపునివ్వడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 17 అక్టోబర్ 2025

# యుపిఎస్సీ పరీక్షలో సత్తా చాటిన నల్లమల విద్యార్థి మనోజ్ కుమార్

ఆటంకాలు ఎదురైనా తల్లితండ్రుల ప్రోత్సాహంతో విజయ కిరీటం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నల్లమల్ల ప్రాంతానికి చెందిన మనోజ్ కుమార్ యుపిఎస్సీ పరీక్షలో విజయపతాక ఎగురవేశాడు. కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తల్లితండ్రుల ప్రోత్సాహం, తన కఠిన శ్రమతో దేశవ్యాప్తంగా జరిగే యుపిఎస్సీ పరీక్షలో అద్భుత ఫలితాలు సాధించి, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైనింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం పొందాడు.మనోజ్ కుమార్ అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన అంబరాములమ్మ,బాలచంద్రయ్య దంపతుల కుమారుడు. వీరి కుటుంబం ఆర్థికంగా వెనుకబడినప్పటికీ, పిల్లల చదువుపై దంపతులు ప్రత్యేక శ్రద్ధ చూపారు. చిన్నప్పటి నుంచే చదువులో ప్రతిభ కనబరిచిన మనోజ్,1 నుండి 5వ తరగతి వరకు మాచారంలో, 6 నుండి 10వ తరగతి వరకు కల్వకుర్తి నిర్మల విద్యాలయంలో చదివాడు. అనంతరం సోషల్ వెల్ఫేర్ గురుకులంలో ఇంటర్ పూర్తి చేసి, సైఫాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు.తండ్రి మరణంతో కుటుంబ బాధ్యతలు తనపై పడ్డా వెనుకడుగు వేయకుండా చదువును కొనసాగించాడు.ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 2019లో ఎంఎస్సీ గోల్డ్ మెడల్ సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తూ, యుపిఎస్సీ వంటి కఠినమైన పోటీ పరీక్షకు మూడు సంవత్సరాలపాటు కష్టపడి సిద్ధమయ్యాడు. మొదటి ప్రయత్నంలో విఫలమైనా ధైర్యం కోల్పోకుండా రెండో ప్రయత్నంలో (2025) విజయాన్ని సాధించి ఇండియన్ బ్యూరో ఆఫ్ మైనింగ్ డిపార్ట్‌మెంట్‌లో నియామకం పొందాడు. ఈ విజయం కుటుంబానికి, గ్రామానికి గర్వకారణమైంది.తల్లి, తండ్రుల త్యాగం తన విజయానికి మూలమని మనోజ్ పేర్కొన్నాడు. “తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిలబెట్టుకున్నాను. నా లాంటి కష్టాలను ఎదుర్కొంటున్న విద్యార్థులకు సహాయం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను” అని ఆయన అన్నారు.మనోజ్ విజయంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. “మనోజ్ విజయం నల్లమల్ల యువతకు ప్రేరణ. పట్టుదలతో కృషి చేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యమే” అని వారు అభిప్రాయపడ్డారు.






# అత్యుత్తమ సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రత్యేక అభినందనలు...

– వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రోగులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి సిబ్బందిని వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆసాంతం పరిశీలించి రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు గణనీయంగా పెరిగినందున మెడికల్ సూపరింటెండెంట్, వైద్యులు సిబ్బంది ను కమిషనర్ ప్రశంసించారు. రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆస్పత్రులలో ఒకటిగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రదర్శన నిలుస్తుందని, ఇదే స్ఫూర్తి భవిష్యత్తులను కొనసాగించాలని కమిషనర్ సూచించారు. జిల్లా ఆస్పత్రిలో వైద్యులంతా సకాలంలో విధులకు హాజరవుతూ ఔట్ పేషెంట్ సేవలలో పాల్గొనాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.నూతన ఆస్పత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్కు వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో కమిషనర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత,సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలి సేర్ప్ సి.సి. మాణిక్యం

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 16 అక్టోబర్ 2025. చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో, శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో, రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులగ పాపయ్యపేట సేర్ప్ సి.సి. మాణిక్యం , వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కోఆర్డినేటర్ భాస్కర చారి, సైబర్ క్రైమ్ రిసోర్స్ పర్సన్ రమేష్ హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని సి.సి. మాట్లాడుతు ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు చాలా జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని , యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారని , మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించి క్రమక్రమంగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కాజేస్తున్నారని , ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ లు లాంటివి కూడా ఎక్కువ అయ్యాయని , తమ కుటుంబ సభ్యులలో ఒకరు ఆపదలో ఉన్నారని, నేరం చేసి మాకు దొరికిపోయాడని , కాబట్టి వెంటనే ఎక్కువమొత్తంలో మాకు డబ్బులు పంపిస్తేనే వదిలేస్తామని , భయభ్రాంతులకు గురిచేస్తే కంగారు పడకుండా వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి, తమని తాము కాపాడుకోవాలని , రకరకాల ఆప్ లలో గేమ్స్ ఆడి డబ్బులు పోయిన విషాదంలో అనంతరం భయంతో, అవమానంతో ఎవరికి చెప్పుకోలేక ఎదురైన సమస్యను పరిష్కరించుకోలేక ఆత్మహత్య చేసుకొని తమ నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారని , ప్రతిఒక్కరు అన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని , సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గోల్డెన్ అవర్ ని గుర్తుపెట్టుకోవాలని , డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో దానినీ దాచుకోవడం అంతే ముఖ్యమని, బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని , సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు3 చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. అనంతరం వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కోఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతు అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి అకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్, సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు, మహిళ మండల సమాఖ్య కార్యదర్శి మాధవి, వి.ఓ.ఎ.లు అనుచందన, ప్రమీల, లావణ్య, యమున, భావన మరియు సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గణేష్, కళాకారులు రాజేందర్, యుగేంద్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ట్రైనింగ్ విజయవంతం

గండీడ్ అక్టోబర్ 16 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం ఎన్సీఈఆర్టీ నేషనల్ కల్చరల్ రీసెర్చ్ సెంటర్ ఉదయపూర్ లో ముగింపు 10 రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం లో ఎన్ సి ఈ ఆర్ టి అసిస్టెంట్ డైరెక్టర్ అశుతోష్ పాల్గొని రాష్ట్రంలో స్థానిక చారిత్రాత్మక మరియు ప్రకృతికపరమైనటువంటి పరిరక్షణ విషయంలో విద్యార్థులను అవగాహన పరచాలని, స్థానిక చారిత్రక కట్టడాలను సంరక్షించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసిఆర్టి ఉదయపూర్ డైరెక్టర్ అభిషేక్ మరియు అన్ని రాష్ట్రాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మహబూబ్నగర్ జిల్లా గండీడ్ బాలుర ఉన్నత పాఠశాల బయోసైన్స్ ఉపాధ్యాయురాలు సాధిక సుజాత ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ ద్వారా సర్టిఫికెట్ను అందుకోవడం జరిగింది.




# పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి... ఎమ్మెల్యే విజయ రమణారావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామ మండల పశు సంక్షేమ విశేషాల గురించి అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ప్రభుత్వం తరఫున పశు సంక్షేమం, పాడి రైతులకు అమలు చేస్తున్న కృత్రిమ గర్భధారణ సేవలు, గొర్రెల కాపరులకు అందుతున్న టీకాలు, నట్టల నివారణ చర్యల గురించి వివరించారు. మెగా క్యాంప్ నందు పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయడం, చూడి పరీక్షలు గర్భాశయ సమస్యలు, వాటి నివారణ, పశువుల ఆరోగ్య సమస్యలు, నివారణ, నట్టల నివారణ చేపట్టడం జరుగుతుందని అవసరమైన పశువుల కాపరులు, పాడి రైతులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. నేడు నిట్టూరు గ్రామంలో 29 దూడలకు నట్టల మందు, 38 పాడి పశువులకు చూడి పరీక్షలు గర్భాశయ సమస్యలు, అన్ని పశువులకు గాలి కుంటు టీకాలు వేయడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సంచాలకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వేణుగోపాల రావు, తెలంగాణ పశువు గణన అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సత్య ప్రసాద్ రెడ్డి, వెటర్నరీ సర్జన్ లు డాక్టర్ అఖిల్ రాజు ,డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ సురేష్ ,డాక్టర్ రవి, వెటర్నరీ అసిస్టెంట్లు, పెద్దపల్లి మండల గోపాల మిత్రులు చంద్రయ్య, శ్రీనివాస్ రవీందర్ ,మనోహర్ ,లక్ష్మణ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా పోటీ చేయాలని చెప్పిన మల్లయ్య గుండెపోటుతో మృతి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని కొమిర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు, గ్రామ మత్స్య సహకార సంఘం డైరెక్టర్ జక్కుల మల్లయ్య ముదిరాజ్ (50) గుండెపోటుతో మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం గత రెండు రోజులుగా ఇంటి వద్ద ఇంటి నిర్మాణ పనులు చేస్తూ కొంత అలసటగా ఉన్నారు. బుధవారం రోజంతా విశ్రాంతి తీసుకున్న ఆయన సాయంత్రం సమయంలో పొలానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలో అస్వస్థతకు గురై మోటార్ సైకిల్‌ను ఆపి అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. స్థానికులు వెంటనే స్పందించి నీరు చల్లినా చలనం లేకపోవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం 108 అంబులెన్స్ ద్వారా కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు గుండెపోటుతో మరణించినట్లు నిర్ధారించారు. నిన్న మొన్నటి దాకా సర్పంచ్‌గా పోటీ చేస్తానని చెప్పిన మల్లయ్య ఆకస్మిక మరణం గ్రామంలో శోకసంద్రాన్ని నింపింది.





# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

తరిగొప్పుల, అక్టోబర్ 16, ప్రజా గొంతుక : మండల పరిధిలోని అబ్దుల్ నాగారం, అక్కరాజుపల్లి, పోతారం గ్రామాలలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( ఐకేపి), మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత తో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని,రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోకుండా పండించిన పంటను ప్రభుత్వాధీన ఐకేపి కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి చిలివేరు లింగం,నాయకులు అర్జుల సంపత్ రెడ్డి, బీరెడ్డి జార్జ్ రెడ్డి,తాళ్లపెల్లి అనితారాజేశ్వర్ గౌడ్, జొన్నగోని సుదర్శన్,ముద్దసాని వెంకట్ రెడ్డి, చెన్నూరి సంజీవ,భూక్య జుమ్లాల్, భూస యాదగిరి,భాషబోయిన రాజు, భోగ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఓట్ చోర్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ




ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓట్ చోర్ పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు నరేంద్ర మోడీ ప్రభుత్వం మరియు ఎలక్షన్ కమిషన్ల ఆధ్వర్యంలో ఓట్ల చోరీ జరుగుతున్న అంశం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఏఐసిసి మరియు పిసిసి ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు ఈరోజు గ్రామాలలో ప్రజల నుండి సంతకాల సేకరన జరిగింది.రానున్న ఎన్నికల్లో కూడా దొంగ ఓట్లను చేర్చి గెలుపు కోసం బిజెపి ప్రయత్నిస్తుందని ప్రజలు జాగ్రత్తగా గమనించి తమ ఓట్లు ఉన్నాయో లేవో చూసుకొని అపరిచితులు సంబంధం లేని వ్యక్తులు నమోదు చేయించుకునే ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని..... సూచించారు. అలాగే రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు క్లస్టర్ ఇంచార్జ్ ఎర్రంశెట్టి సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి తాజా మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్ మాజీ ఎంపీటీసీ మంద హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలి..

# సిడిపిఓ మధురిమ, డాక్టర్ సరోజ..




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 16 అక్టోబర్ 2025. చెన్నారావుపేట మండలం రైతు వేదిక లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా , పోషణ మాసం సందర్భంగా ఐసిడిఎస్ నర్సంపేట పరిధిలోని చెన్నారావుపేట, తిమ్మరాయనపాడ్ సెక్టార్ సూపర్వైజర్లు రాధా, పారిజాతం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ మధురిమ, డాక్టర్ సరోజ ముఖ్య అతిథులుగా హాజరై. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషణ మాసంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగింది. గర్భిణీలో బాలింతలు కిశోర బాలికలు, చిన్నపిల్లలు ప్రోటీన్స్,విటమిన్లతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. కిశోర బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పించి ఐరన్ అధికంగా ఉండే ఆహరపదార్థాలను సమృద్ధిగా తీసుకోవాలని తెలిపారు. స్త్రీల రుతుక్రమ పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. సరైన పోషణకహారం తీసుకోవడం స్థానికంగా లభించే ఆకుకూరలు పండ్లు కూరగాయలు చిరుధాన్యాలతో చేసినటువంటి రాగి జావా,మిల్లెట్స్ తో చేసినటువంటి ఆహారాలు అధికంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వెల్ బేబీ షో నిర్వహించి పిల్లలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినెటర్స్ శ్రీలత,అనిత, ఐకెపి సభ్యులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



# మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 16 :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, గౌతమ్ పూర్ గ్రామంలో విషాదం నెలకొంది. శంఖవార్ కార్తీక్ (వయసు 25) అనే యువకుడు మద్యానికి బానిసై తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.గ్రామస్తులు మరియు పోలీసుల ద్వారా అందిన సమాచారం మేరకు, గౌతమ్ పూర్ గ్రామానికి చెందిన శంఖవార్ కార్తీక్ కొద్ది కాలంగా మద్యం అలవాటుకు లోనై తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నాడు. ఈ క్రమంలోనే, అతను తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు.ఈ విషయాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు మరియు స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. టూ టౌన్ సీఐ డి. ప్రతాప్ ఆదేశాల మేరకు, ఎస్సై మనీషా సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆత్మహత్య కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.మృతుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో గౌతమ్ పూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గాగిళ్ళాపుర్ లో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:16:: మద్దూరు న్యూస్:: ఇంట్లో ఎవరు లేని సమయంలో రాత్రి స్లాబ్ కొండికి చీర సహాయంతో ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై మద్దూరు ఎస్.ఐ షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం, గాగిళ్ళాపుర్ గ్రామానికి చెందిన ఏలూరి రాజయ్య కుమారుడు ఏలూరి రామకృష్ణ (36), పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు, 9 సంవత్సరాల క్రితం రామకృష్ణకు తొర్నాల గ్రామానికి చెందిన మమతతో వివాహం జరిగింది, వారికి 8 సంవత్సరాల కుమార్తె ఉంది, కాగ ఈ ఎనిమిది సంవత్సరాల కాల వ్యవధిలో, దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం వారిద్దరికీ సంసార విషయంలో పలుమార్లు గొడవలు జరగడంతో ఇరు గ్రామాల పెద్దమనుషుల సమక్షంలో విడాకులు తీసుకున్నారని, అనంతరం రెండు నెలల వ్యవధిలో రామకృష్ణ మరొక అమ్మాయిని వివాహం చేసుకోగ, అతని మొదటి భార్య అయిన మమత అతనికి ఫోన్ చేసి తిరిగి సంసారానికి వస్తానని చెప్పడంతో, అతడు రెండో భార్యతో పెద్దమనుషుల సమక్షంలో విడాకులు తీసుకొని తిరిగి మొదటి భార్యతో కాపురం కొనసాగించాడు. ఇప్పుడు ప్రస్తుతం కాపురం కొనసాగిస్తున్న అతని భార్య మమత రెండు నెలల క్రితం తనతో గొడవపడి తన పుట్టింటికి వెళ్లడంతో, అట్టి విషయంలో ఏం చెయ్యాలో తోచక మనస్థాపానికి గురైన ఏలూరి రామకృష్ణ బుధవారం రోజు రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో స్లాబ్ కొండికి చీర సహాయంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగ, అదే సమయంలో వారి ఇంటి ప్రక్కన ఉన్న ఇంటికి వెళ్లి తిరిగి వచ్చిన అతని తల్లి లక్ష్మి చూసి వెంటనే గట్టిగ అరుస్తూ చుట్టుపక్కల వారికి తెలియజేయడంతో, వారు వచ్చి అతన్ని క్రిందికి దింపగా అప్పటికే రామకృష్ణ మృతిచెందినట్లు అతని తండ్రి రాజయ్య మద్దూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యగా, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూరు ఎస్.ఐ షేక్ మహబూబ్ తెలియజేశారు.






# ఈ నెల 18న జరిగే బిసి బందుకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ..



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 16 అక్టోబర్ 2025. పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత , నర్సంపేట మాజీ శాసనసభ్యులు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ,రాజకీయ, విద్య ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల ప్రతినిధులు ఈనెల 18న పాటిస్తున్న బంద్ కు బి ఆర్ ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని , కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిందని,ఆశాస్త్రీయ విధానాలతో, రాజ్యాంగ విరుద్ధంగా ఆర్డినెన్సు ,జీవోలు, బిల్లులు తీసుకురావడం, అవి కోర్టులలో నిలబడకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా బీసీలకు అన్యాయం చేస్తుందని , కేంద్రంలో ,రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు జాతీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్ బీసీలను తమ రాజకీయ అవసరాల కోసం,అధికారం కోసం ఉపయోగించుకుంటున్నారని , నేడు బీసీల 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఈ రెండు పార్టీలు అడ్డుపడుతున్నాయని, బీసీలకు రాజ్యాంగ బద్ధంగా రాజకీయ, విద్య ఉద్యోగాలలో 42% రిజర్వేషన్ కల్పించే విధంగా పార్లమెంటులో చట్టాలు చేసి తొమ్మిదొవ షెడ్యూల్ ప్రకారం బీసీల రిజర్వేషన్ అమలుకు చట్టబద్ధత కల్పించాలని , తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల ప్రతినిధులు నిన్నటి రోజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని కలిసి ఈనెల 18న జరిగే బందుకు మద్దతు తెలియజేయాలని కోరిన సందర్భంగా, రాష్ట్ర పార్టీ బీసీల రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగిందని , రాష్ట్ర పార్టీ పిలుపు మేరకునియోజకవర్గవ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈనెల 18న తలపెట్టిన బంద్ లో బీసీలకు అండగా ఉండాలని రిజర్వేషన్ల అమలుకు బీసీ సంఘాలకు అండగా నిలబడాలని వివరించారు.



# మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరామర్శ

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్16) హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మాందారిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రేణికుంట్ల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో హనుమకొండ బాలాజీ హాస్పిటల్ లో చేరగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కొమ్ముల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 18 తారీకు రోజున సంపూర్ణ బంద్



గండీడ్ అక్టోబర్ 16 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 18 తారీకు రోజున ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కళాశాలలు ప్రైవేట్ కళాశాలలు ప్రైవేట్ పాఠశాలలు ఉమ్మడి గండేడ్ మండల కేంద్రంలో తెలంగాణ సంపూర్ణ బంధును ప్రకటించడం జరిగింది. రాజకీయపార్టీలకతీతంగా అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో 42 శాతం రాజకీయంగా విద్యాపరంగా ప్రకటించేదాకా ఉద్యమం ఆగకుండా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తూ బందుకు పిలుపునివ్వడం జరిగింది.

# మాజీ కౌన్సిలర్ కు స్వదేశీ ఆగమన

## శుభాకాంక్షలు తెలిపిన సుధమల్ల కిషోర్.



ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (అక్టోబర్16) :హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి-రఘుపతి గౌడ్ ఇటీవల అమెరికా వెళ్లి తిరిగి స్వదేశానికి సురక్షితంగా తిరిగి వచ్చినందుకు మాదారం కాంగ్రెస్ నాయకుడు సూదమల్ల కిషోర్ వారిని కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎర్ర సుగుణమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసిన

# కాంగ్రెస్‌పార్టీమాజీమండలఅధ్యక్షుడు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 16 అక్టోబర్ 2025.చెన్నారావుపేట మండలంలోని , అమీనాబాద్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎర్ర మల్లారెడ్డి. తల్లి ఎర్ర సుగుణమ్మ బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ పూలమాల వేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నే బోయిన రమేష్ యాదవ్, మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాసరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు సాదు. మధుసూదన్ రెడ్డి, చెన్నారావుపేట మండల కిసాన్ సెల్ అధ్యక్షులు. సంపత్ రెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి పట్టణంలో నిషేధిత గంజాయి పట్టివేత వ్యక్తి అరెస్టు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 16 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన చొప్పురి పృధ్వీ రాజ్ అనే వ్యక్తి గంజాయి సరఫరా చేస్తున్నడానే సమాచారం తో ధర్మపురి పట్టణానికి చెందిన పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం..జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన చొప్పరి పృధ్వీ రాజ్ ప్రభుత్వ నిషేధిత గంజాయిని తీసుకొని వస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించాగా అట్టి వ్యక్తి ని పట్టుకుని తనిఖీ చేయగా వారి వద్ద ప్రభుత్వ నిషేధిత 103 గ్రాముల గంజాయి మరియు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉదయ్ కుమార్ తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం17అక్టోబర్2025

## యుద్ధ ప్రాతిపదికన రెవిన్యూ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.




ప్రజాగొంతుక. కామారెడ్డి. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ లో ఉన్న భూ భారతీయ రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, సీఎం ప్రజావాణి, కలెక్టర్ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, వివిధ సర్టిఫికెట్ జారీ, ఇసుక, మట్టి అక్రమ రవాణా, ప్రభుత్వ భూముల సర్వే, రేషన్ కార్డుల పంపిణీ తదితర 16 అంశాలు రివ్యూ చేసి వాటి పరిష్కారానికి ఆదేశాలను చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అంశాలు అత్యధిక ప్రాధాన్యత కలిగి ఉంటాయని జిల్లాలో పెండింగ్లో ఉన్న రెవెన్యూ సమస్యలన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని అన్నారు. భూభారతి చట్టంననుసరించి నిర్వహించిన రెవెన్యూ సంస్థల ద్వారా స్వీకరించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని, ప్రభుత్వ ఆదేశాలు రాగానే సాదా బై నామాలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కొత్తగా గ్రామపాలన అధికారులు కూడా వచ్చారు కాబట్టి మానవ వనరులకు ఇబ్బంది లేదని అన్నారు. అదేవిధంగా శిక్షణ లైసెన్స్ సర్వేయర్లు కూడా అందుబాటులో ఉన్నారు వారి సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. కులము, ఆదాయం ఇతర సర్టిఫికెట్లను నిర్ణీత సమయంలో గా ప్రజలకు అందించాలని అన్నారు. పెండింగ్లో ఉన్న కోర్టు కేసుల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ మండలాల్లో పెండింగ్లో ఉన్న రెవెన్యూ ఫారెస్ట్ భూముల వివాదాలను ఫారెస్ట్ అధికారులతో కలిసి పరిష్కరించాలని అన్నారు. కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులలో అత్యధిక దరఖాస్తులు రెవెన్యూ శాఖలోనే ఉన్నాయని వాటితోపాటు ముఖ్యమంత్రి ప్రజావాణి కార్య కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ ల్యాండ్ సర్వే చేపట్టాలని, రేషన్ కార్డుల పంపిణీ కి చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఇసుక, మొరం అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ , డిఆర్ఓ మధు మోహన్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, ఎడి సర్వే ల్యాండ్, అన్ని మండలాలతో తాసిల్దార్లు, కలెక్టరేట్ సూపరెంటిండెంట్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట డివిజన్ లంబాడి జేపీసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్, జేపీసీ కో కన్వీనర్ అంగోతు భద్రయ్య అదేశానుసారం మేరకు..



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 16 అక్టోబర్ 2025. చెన్నారావుపేట మండల లంబాడి జేపీసీ కన్వీనర్ బోడ మురళి నాయక్ ఆధ్వర్యంలో, చెరువుకొమ్ము తండ గ్రామంలో లంబాడి జేపీసీ గ్రామ కమిటీలు ఎన్నుకోవడం , లంబాడి జేపీసీ కమిటీ నియామకం జరిగింది.ఈ సందర్భంగా మండల లంబాడి జేపీసీ కన్వీనర్ బోడ మురళి నాయక్ మాట్లాడుతూ , లంబాడీల, ఆదివాసులు మధ్య చిచ్చు పెడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు , ఆదిలాబాద్ నుండి మాజీ ఎంపీ సోయం బాబురావు కులాల మధ్య వైరుధ్యాలు తీసుకువచ్చి గొడవలకు ఘర్షణలకు వచ్చే విధంగా చేస్తున్నారని , లంబాడీలు రాజ్యాంగబద్ధంగానే ఎస్టి హెూదాలో కలిగి ఉన్నారని , సుప్రీంకోర్టులో మాపై పెట్టినటువంటి కేసులను తక్షణమే వాపసు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జేపీసీ లంబాడి గ్రామ కమిటీ సభ్యులు. అధ్యక్షులు: బోడ రవి నాయక్.ఉపాధ్యక్షులు: వాంకుడోత్ శ్రీనుప్రధాన కార్యదర్శి: జరుపల నర్సు. కార్యదర్శి : బోడ రెడ్డి.ప్రచార కార్యదర్శి: బోడ శ్రీనివాస్.కోశాధికారి: వాంకుడోత్ బాలు.ముఖ్య సలహాదారులు: భూక్య స్వామి. వాంకుడోత్ కిషన్.బోడ ధంజ్య. లక్ష్మణ్ .జగన్.పాల్తియ్య శశిందర్.కార్యవర్గ సభ్యులు:-భుక్య వీరు. లచ్చిరం .బోడ శ్రీను. సదర్ లాల్. జరుపుల సుమన్. బోడ వీరస్వామి.బోడ వెంకన్న. భూక్య రమేష్. బోడ శ్రీనివాస్. అజ్మీర దేవా.జరుపల లాలు. వాలు. లావుడియా భాష. అజ్మీర మోహన్. పిల్లలమరి గణేష్. బోడ రాజేందర్. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో: బానోత్ విక్రం. బోడ గొప్ప.బోడ కిషన్. సుమన్. ప్రసాద్. రమేష్. రమేష్. రవి.శ్రీను.దంజ్య .జేపీసీ లంబాడి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బీసీ రిజర్వేషన్లు తేల్చాకే ఎన్నికలకు వెళ్లాలి



42% రిజర్వేషన్లను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దాం అఖిలపక్ష నాయకుల మద్దతుతో బీసీ బంద్ పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయండి చౌటుప్పల్' (ప్రజా గొంతుక న్యూస్) తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ కో కన్వీనర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ , బీసీ యువజన సంఘం మునుగోడు నియోజవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం 18 అక్టోబర్ 2025న జరగబోయే "తెలంగాణ బంద్" కు మద్దతుగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కళాశ్రీ ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ వ్యాపార సంఘాల అధ్యక్షులు, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, అలాగే పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని బంద్కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.నాయకులు మాట్లాడుతూ ం"బీసీలకు హక్కైన 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం తక్షణం అమలు చేయాలి. బీసీలను నిర్లక్ష్యం చేయడం సమాజానికి అన్యాయం. రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి" అని డిమాండ్ చేశారు.బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు తెలిపారు ంఈ ఉద్యమం బీసీల న్యాయహక్కుల కోసం, ఏ పార్టీకి వ్యతిరేకం కాదు. అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు కలసి బీసీల సాధనలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో. మాజీ ఎంపీపీ%ు% సర్పంచ్ బొంగు జంగయ్య గారు, సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఆదిమూల శంకర్, కుమ్మరి సంఘం అధ్యక్షులు సిలివేరి శ్రీను ,బీసీ విద్యార్థి విభాగం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బండి గారి శ్రీధర్, బీసీ సెల్ ఐటి కన్వీనర్ సూర్య అన్న బోయిన, క్లాత్ షోరూం అధ్యక్షులు శ్యామ్, మెకానిక్ సంఘం అధ్యక్షులు ఉడుగు నాగరాజు, బిసి యువజన నాయకులు ఉప్పుగల నాగరాజుగౌడ్, రజక సంఘం అధ్యక్షులు యాదగిరి, స్వర్ణకార సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ సంతోష్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కొందారు వెంకటేష్ ,సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివప్రసాద్, కుమ్మరి సంఘం కో కన్వీనర్ సైదులు బీసీ , జోగ్రిగల ఎల్లేష్, యాదవ సంఘం నాయకులు పాక చిరంజీవి, తెలంగాణ ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి, పెద్ద గొని రమేష్ ,యాదవ సంఘం నాయకులు వెంకటేష్, రవి , బి వన్ యాదవ్ , గౌరీ శంకర్ , గౌడ సంఘం నాయకులు కుమార్ ,కిరణ్ కుమార్ , వనం రాజు , సుభాష్ ,మల్లేశం బాబు , రాజు, బొల్లోజు విష్ణు చారి బీసీ సంఘాల నాయకులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు, కుల సంఘాల నేతలు, రాజకీయ పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అక్కరాజుపల్లిలో ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించిన ఏపిఎం నరేందర్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి...

అక్క రాజు పల్లి లో ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా విక్రయిస్తే మద్దతు ధరతో పాటు పారదర్శకంగా కొనుగోలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం అర్ఐ ఆంధ్రయ్య జీపీఓ మంజుల సీసీ రాములు కార్యదర్శి రత్న కారోబార్ అక్తర్ గ్రామస్తులు రెయిన్బో యూత్ అసోసియేషన్ మాజి అధ్యక్షులు అంకం రాజు తాటి శ్రీనువాసు మంచినీళ్ల రమేష్ సెంటర్ ఇంచార్జి లు మానస వివో అధ్యక్షురాలు మంచినీళ్ల రాజ్యలక్ష్మి రేణుక రమ్య ప్రభాకర్ కర్ణాకర్ రైతులు పాల్గొన్నారు

## కామారెడ్డి జిల్లాలో నిన్నటి వరకు మద్యం దరఖాస్తులు 419.వచ్చాయి జిల్లా ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ వెల్లడి

ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి కామారెడ్డి. కరుణాకర్.ఈ రోజు వరకు అనగా (16.10.2025), మద్యం షాప్ ల దారాఖాస్తుల ప్రక్రియ 2025-2027 సంవత్సరానికి మద్యం దుకాణాలకు మొత్తం (419) దరఖాస్తులు రావడం జరిగింది.కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15వైన్ షాప్లకు గాను 104దరఖాస్తులు వచ్చాయి.దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం8 వైన్ షాప్లకు 77దరఖాస్తులు వచ్చాయి.ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 75దరఖాస్తులు వచ్చాయి.బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09వైన్ షాప్లకు గాను 84దరఖాస్తులు వచ్చాయి.బీచుకుందా స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 79దరఖాస్తులు వచ్చాయి.ఈ రోజు వరకు కామారెడ్డి జిల్లాలో 49వైన్ షాప్ లకు 419దరఖాస్తులు వచ్చాయిబి.హనుమంత రావు జిల్లా ఎక్సైజ్ సూపరింటేడెంట్, కామారెడ్డి



## ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ తిరుపతిని సన్మానించిన జమ్మికుంట మండల నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి/ రాజు కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ప్రతినిత్యం నిరుపేద ప్రజల ఆరోగ్యం కోసం శ్రమిస్తూ వారికి మెరుగైన వైద్యం అందించాలనే పట్టుదలతో కృషి చేస్తున్న సురక్ష హాస్పిటల్ డాక్టర్ కనవేన తిరుపతి హుజురాబాద్ జమ్మికుంట ఐ ఎం ఏ ప్రెసిడెంట్ గా ఎన్నికైనందున డాక్టర్ తిరుపతి గారికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు డాక్టర్ తిరుపతి గారు రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో వజ్ఞ పెల్లి రాజు జెకె బక్కతట్ల రాజు తదితర నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ బంధుకు అందరూ సహకరించాలి

గండీడ్ అక్టోబర్ 16 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్ గండీడ్ మేజర్ న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజకీయ,విద్యా, ఉద్యోగ అమలు చేసేదాకా ఉద్యమం కొనసాగించాలని బీసీ సంఘాలు ప్రకటించిన తెలంగాణ బందును ఈ నెల 18 శనివారం గండీడ్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బంధు కార్యక్రమానికి అన్ని పార్టీల రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్ పిలుపునిచ్చారు. స్వచ్ఛందంగా పాఠశాలలు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛందంగా మూసివేసి అందరూ తెలంగాణ బంధు కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి



.ముందస్తు జాగ్రత్తలే రక్ష పశుసంవర్ధక శాఖ డాక్టర్ శశాంక్ రెడ్డి. తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక అక్టోబర్ 16 తెలంగాణ ప్రభుత్వం కేంద్రం ప్రభుత్వం సహకారం తో పశు వైద్యశాఖ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లో పశువులకు ఉచితంగా గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం అక్టోబర్ 15 నుండి నవంబర్ 24 వరకు టీకాల కార్యక్రమం జరుగుతున్నది దానిలో భాగంగా జనగామ జిల్లా తరిగొప్పుల మండల పరిధిలో సోలిపురం గ్రామం లో పశువుల సంరక్షణ కోసం ఎఫ్ఎమ్‌డి (%ఖీవీణ%) టీకా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బ్లాక్ బఫెలోస్ 90, వైట్ ఆవులు మరియు ఎద్దులు కలిపి మొత్తం 125 పశువులకు ఉచిత టీకాలు వేయడం జరిగింది. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వి.ఏ.ఎస్. శశాంక్ రెడ్డి మాట్లాడుతూ, "పశువుల ఆరోగ్య సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. రైతులు కచ్చితమైన మార్గదర్శకాలను అనుసరిస్తే, వ్యాధి ప్రభావాన్ని తగ్గించవచ్చు" అని పేర్కొన్నారు. గాలి కుంటు సోకిన పశువుల ఉష్ణోగ్రత 104ీ%-106ీ% వరకు ఉండి, నోరు, నాలుక, పెదవులు, చిగుళ్లు, కాలి గిట్టల దగ్గర బొబ్బలు వస్తాయి. 24 గంటలలో అవి పగిలి పుండ్లుగా మారతాయి. పశువులు నోటిలో పుండ్ల నొప్పి కారణంగా మేత తినలేక, నీరసించిపోతాయి. నోటి నుంచి లాలాజలం కారుతుంటుంది. కాలి గిట్టల్లోని పుండ్లు వల్ల పశువులు సరిగ్గా నడవలేవు. వ్యాధి సోకిన తరువాత పాలు ఇవ్వడం తగ్గుతుంది. లేత వయస్సు గల పశువులకు మరణ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కొన్ని పశువుల్లో బొబ్బలు పొదుగుపైన ఏర్పడితే పొదుగు వాపునకు దారి తీస్తుంది. చికిత్స కోసం పశువుల నోరు, కాలి గిట్టల మధ్య ఏర్పడిన పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావకంతో శుభ్రంగా కడగాలి. తరువాత బోరోగ్లిజరిన్ పేస్ట్‌ను పుండ్లపై రాయాలి. పెన్సిలిన్ వంటి యాంటీబయోటిక్ మందులను పశువులకు అందించాలి. హోమియోలోనూ వ్యాధి నివారణకు మందులు ఉన్నాయి. గాలికుంటూ నివారణ పశువుల పాకలను శుభ్రంగా ఉంచుకోవాలి నాలుగు నెలల వయస్సు దాటినా దూడలు పెద్ద పశువులను సంవత్సరానికి రెండు సార్లు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలిఈ కార్యక్రమంలో ఓ.ఎస్. నాగరాజు, గోపాలమిత్ర రామకృష్ణ, మహేష్ తదితరులు రైతులు పాల్గొన్నారు.



# ఈ నెల 18 న తెలంగాణ బంద్..

బీసి కుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ. నాగార్జునసాగర్...నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:16 బీసీ సంఘం ఆధ్వర్యంలో బందును విజయవంతం చేయండి. బీసీలకు 42 % శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర కమిటీ జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈరోజు నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ మెయిన్ బజార్లో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఎల్లుండి జరిగే బీసీ బందును విజయవంతం చేయాలనిఋ ముక్తకంఠంతో అందరూ అన్నారు తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే విధంగా చొరవ చూపాలని నాయకులు డిమాండ్ చేశారు నందికొండ మున్సిపాలిటీలోని వ్యాపార సంస్థలు ప్రైవేటు సంస్థలు విద్యాసంస్థలు ప్రభుత్వ ఆఫీసులు అన్ని కూడా సంపూర్ణంగా బంద్ చేసి విజయవంతం చేయాలని కోరారు..

## అనుమానాస్పద వ్యక్తులను తహసిల్దార్

# ఎదుట హాజరుపరిచిన పోలీసులు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:16:: మద్దూరు న్యూస్:: మండలంలోని లద్నూరు గ్రామంలో పాత ఇనుప సమాన్ కొంటామని ఇద్దరు అపరిచిత వ్యక్తులు గ్రామవీధులలో అనుమానస్పదంగా తిరుగుతుండగా, గ్రామస్తులు డయల్ 100 పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో,



వెంటనే మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఆ ఇద్దరిని విచారించగా, వారి పేర్లు పడతం వెంకటయ్య మరియు పడతం గోపాల్ అని వారు తరిగొప్పుల మండలానికి చెందిన వ్యక్తులుగా తెలియజేశారు. అనంతరం వారిద్దరిని అదుపులోకి తీసుకొని మద్దూరు మండలంలోని తహసిల్దార్ ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేసినట్లు ఎస్.ఐ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఈనెల 18 బీసీ సంఘాల జేఏసీ బంద్‌కు ఏఐటియుసి మద్దతు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో బంద్ విజయవంతం చేయాలని పిలుపు సామాజిక న్యాయం సాధనలో ఏఐటియుసి దృఢంగా నిలుస్తుందన్న పర్వతాలు రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 16 (ప్రజా గొంతుక) బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చిన ఈనెల 18వ తేదీ తెలంగాణ బంద్‌కు ఏఐటియుసి మద్దతు ప్రకటించింది. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జరుగుతున్న ఈ పోరాటం న్యాయమైనదని, సామాజిక సమానత్వం కోసం అన్ని వర్గాలు ఐక్యంగా నిలవాలని ఏఐటియుసి, సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు.పర్వతాలు మాట్లాడుతూ "బీసీల జనాభా ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న డిమాండ్



న్యాయమైనది. విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, శాసన రంగం ప్రతి రంగంలోనూ జనాభా నిష్పత్తి మేరకు వాటా రావాలి. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అయితే, ఇప్పటికీ ఆ హామీ అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి," అని పర్వతాలు పేర్కొన్నారు.అదేవిధంగా, దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్‌ను కూడా ఏఐటియుసి మద్దతు ఇస్తోందని ఆయన తెలిపారు."బీసీలకు రిజర్వేషన్లు అనేది మేం అడుగుతున్న ఉపకారం కాదు అది రాజ్యాంగ హామీ. సామాజిక న్యాయం కోసం ఏఐటియుసి పోరాటం ఆగదు. ఈనెల 18న జరగబోయే బంద్ విజయవంతం కావడానికి రాష్ట్రవ్యాప్తంగా మా కార్యకర్తలు, నాయకులు అందరూ పాల్గొని మద్దతు ప్రకటించాలి," అని పర్వతాలు పిలుపునిచ్చారు.



# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎంపీడీఓ రామకృష్ణ నాయక్

విద్యార్థులకు నాణ్యమైన విద్య,భోజనం అందించాలి. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి.ఎంపీడీఓ రామకృష్ణ నాయక్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలను కుల్కచర్ల మండల ఎంపీడీఓ రామకృష్ణ నాయక్ ఆకస్మికంగా సందర్శించారు.డైనింగ్ హాలు,వంటగదిని పరిశీలించి,అన్నం,కూరగాయలు, పప్పు,పెరుగు వంటకాలను ప్రత్యేకంగా పరిశీలించి భోజనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అదేవిధంగా నాణ్యమైన భోజనం కూడా పెట్టాలని అన్నారు.పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉండడంతో సంతోషించారు.విద్యార్థులకు బ్యాడ్జిలు అందించారు.తర్వాత విద్యార్థులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల సమస్యలను అడిగి స్వయంగా తెలుసుకున్నారు.విద్యార్థులు మాట్లాడుతూ ప్రత్యేక అధికారిగా మీరు వచ్చినప్పటి నుంచి మా పాఠశాలలో ఎలాంటి సమస్యలు లేవని ప్రతి రోజు మెనూ ప్రకారము మాకు ప్రిన్సిపాల్ దేవి కిషన్ అందించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థుల విషయాలను గమనించిన ఎంపీడీఓ సానుకూలంగా స్పందించారు. తర్వాత 10వ,తరగతి విద్యార్థులు మంచిగా చదువుకొని సం"రం పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

## ఈనెల 18 నా బీసీ సంఘాల జేఏసీ బంద్

# పిలుపుకు మద్దతు ప్రకటిస్తున్నాం

జర్పుల దశరథ్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితిరంగా రెడ్డి జిల్లా బ్యూరో.. ప్రజా గొంతుక బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18వ తేదీ బంద్ కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమితి మద్దతు తెలియజేస్తుంది. సామాజిక న్యాయం సకల రంగాల్లో న్యాయం జరగాలని మేము ఎంత మంది మాకు అంత వాటా జనాభా తమాషా ప్రకారం ప్రతి ఒక్కరికి రావాలని విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో శాసన రంగాల్లో ప్రతి ఒక్కరి వాటాను ఎవరికి వారు పంచాలని అభిప్రాయాన్ని లంబాడి



హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ భావిస్తుంది వారి న్యాయమైన డిమాండ్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు ప్రకటించి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న రిజర్వేషన్లను ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో ఒకపక్క చేస్తున్నట్లే నటించి మరోపక్క కోర్టులో స్టేలు వచ్చే విధంగా ప్రోత్సహిస్తూ బీసీలను మోసం చేసే కుట్ర ఏదైతే జరుగుతుందో దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన బీసీ సంఘాల జేఏసీ ఏదైతే బంధు కాలు ఇచ్చిందో దాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు నాయకులు రాష్ట్రవ్యాప్తంగా పాల్గొని మద్దతు తెలియజేయాలని పిలుపునిస్తున్నాం..



# కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల పట్టణ కేంద్రంలోని మండల రెవెన్యూ ఎం ఆర్ ఓ కార్యాలయం లో ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మీ %ం% షాది ముబారక్ లబ్దిదారులకు చెక్కులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,ఎంఆర్ఓ చేతుల మీదగా చెక్కులను అందజేయడం జరిగింది.కావున మున్సిపల్ వార్డు అధ్యక్షులు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో ఆరిజ రామ్ రెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ ముద్దుబిడ్డ విజయేందర్ దర్శకత్వంలో 'మిత్ర మండలి' విడుదల ప్రజల హర్షం వెల్లివిరిసింది

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:16నల్లగొండ జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలుస్తూ, నల్లగొండ ముద్దుబిడ్డ సట్టు విజయేందర్ ఎస్ దర్శకత్వంలో రూపొందిన 'మిత్ర మండలి' సినిమా ఈ గురువారం అద్భుతంగా విడుదలైంది. సినిమా విడుదల సందర్భంగా నల్లగొండ పట్టణంలో ప్రజలు, అభిమానులు భారీగా స్పందించారు.స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొని, ఈ సినిమా ఘనవిజయం సాధించాలని కోరుకుంటూ బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం




చేశారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు %-% భీమనపల్లి శ్రీకాంత్, పగిళ్ల రాము, తస్లరాజు సునీల్, శివరాం, గణేష్, సందీప్, ఎలేందర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.విజయేందర్ స్వస్థలం నల్లగొండ నుండి దర్శకుడిగా ఎదగడం ప్రజల్లో గర్వభావాన్ని కలిగించింది. యువ ప్రతిభకు ప్రోత్సాహం ఇవ్వడం తమ కర్తవ్యమని నల్లగొండ ప్రజలు పేర్కొన్నారు. "మిత్ర మండలి" చిత్రం విజయవంతం కావాలని, తెలుగు సినీ రంగంలో విజయేందర్ మరిన్ని అద్భుతమైన సినిమాలు అందించాలని ప్రజలు ఆకాంక్షించారు.నల్లగొండ అంతటా ఈ చిత్రంపై చర్చలు చెలరేగి, నవ్వులు పంచే ఈ సినిమా ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటుందనే విశ్వాసం వ్యక్తమవుతోంది.



# ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు

శేరిలింగంపల్లి ప్రతినిధి, అక్టోబర్ 16 (ప్రజాగొంతుక) : ఎమ్మెల్యే గాంధీ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు, మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, శ్రీనివాసరాజు, మర్యాదపూర్వకంగా కలిసి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 17 అక్టోబర్ 2025

# ఏకాభిప్రాయంతోనే డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక. - అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 16 (ప్రజాగొంతుక) : కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం శేరిలింగంపల్లి సమన్వయ కమిటీ సమావేశం ఏంఎస్ పి కన్వెన్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు తమిళ్నాడు ఎంపీ రాబర్ట్ బ్రూస్, టీపీసీసీ ఉపాధ్యక్షులు కోటింరెడ్డి వినయ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు ఈ సమావేశానికి విచ్చేసామని తెలియజేశారు. నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22 న ఏఐసీసీకి నివేదిక అందిస్తామని తెలిపారు. మెజార్టీ అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని జిల్లా అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షుడి ఎంపిక పూర్తి పారదర్శకంగా, అందరి అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలకు తీసుకుని ఏఐసీసీ... డీసీసీ అధ్యక్షుడి నియామకంపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.అదేవిధంగా ఓట్ చోరీ అంశానికి సంబంధించి మాట్లాడుతూ...ఇప్పటికే లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఓట్ చోరీకి సంబంధించి ఆధారాలు బయటపెట్టిన, ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోకుండా బిజెపి కనుసన్నల్లో ఎన్నికల సంఘం పనిచేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల పై మాట్లాడుతూ... బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన ముద్దాయిలు బిఆర్ఎస్ – బిజెపి పార్టీలని ధ్వజమెత్తారు. కులగణన చారిత్రాత్మక నిర్ణయమని, పారదర్శకంగా నిర్వహించామని, బిజెపి – బిఆర్ఎస్ కలిసి బిసి రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని, తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును గవర్నర్ వద్ద ఆపింది బిజెపి ప్రభుత్వం కాదా అంటూ కిషన్ రెడ్డిని సూటిగా నిలదీశారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

త్వరలో అక్రిడిటేషన్ పాలసీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాల నివారణకు ప్రత్యేక చర్యలు ప్రజా గొంతుక. హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పట్ల పూర్తి కట్టుబాటుతో ఉందని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మీడియా వర్గాల అభ్యున్నతి కోసం పలు చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్.ప్రియాంక, సిపిఆర్వో మల్సూర్ లతో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "అర్హులైన జర్నలిస్టుల గౌరవం కాపాడే విధంగా శాస్త్రీయ పద్ధతిలో పాలసీ రూపొందించాలి. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలి. ఈ నెలాఖరుకే పాలసీ రూపుదిద్దుకోవాలి" అని అధికారులను ఆదేశించారు.అలాగే, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, దౌర్జన్యాలు వంటి సంఘటనలను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, వారి కథనాలకు రక్షణ, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కమిటీలో చర్చలు జరిగినట్లు మంత్రి వివరించారు."జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటోంది. వారికి ఆత్మగౌరవం, భద్రత కల్పించడమే మా లక్ష్యం" అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# ఘనంగా గౌతమ్ గౌడ్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 16 (ప్రజాగొంతుక) : హాఫీజ్పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ జన్మదిన వేడుకలు హాఫీజ్ పెట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్, మంజుల రఘునాథ్ రెడ్డిలు పాల్గొని వికలాంగులకు వీల్ చైర్, ఆశా వర్కర్లకు, అంగన్వాడి టీచర్లకు ఆయమ్మలకు చీరలను పంపిణి చేశారు. ఈ వేడుకల్లో కాలనీ వాసులు యూత్ అసోసియేషన్ గ్రామస్తులు బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని గౌతమ్ గౌడ్ ను గజమాలతో శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.







# అమరజీవి కామ్రేడ్ దాసరి సరళా దేవికి ఘనంగా నివాళులు

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 16 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ స్టాలిన్ నగర్ యంసిపిఐ (యు)పార్టీ మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అమరజీవి కామ్రేడ్ సరళ దేవి 14వ వర్ధంతిని ఎఐఎఫ్ డి డబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ తాండ్ర కళావతి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కామ్రేడ్ దాసరి సరళా దేవి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యంసిపిఐ (యు) కేంద్ర కమిటీ సభ్యురాలిగా హైదరాబాద్ కు బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు వివిధ ప్రాంతానికి పొట్ట చేత పట్టుకొని వచ్చిన పేద ప్రజలకు సమీకరించి అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ నాయకత్వాన మియాపూర్ ప్రాంతంలో నిర్వహించిన ఇండ్ల స్థలాల సాధన పోరాటంలో ఎన్నో దాడులు నిర్బంధాలు, జైలు జీవితాన్ని గడిపి అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం పార్టీ ఇచ్చిన పిలుపును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విస్తృతంగా అమలు చేస్తూ, పార్టీ అభివృద్ధికి ఎన్ని ఆటంకాలు ఎదురైనా తట్టుకొని దృఢంగా నిలబడి నిజాయితీగా పనిచేస్తూ చిన్న వయస్సులో అమరత్వం పొందారని అన్నారు. ప్రజలకు వారు చేసిన సేవలు గణనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మనం సుధాకర్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, సహయ కార్యదర్శి అనిల్ కుమార్, సభ్యురాలు పి.భాగ్యమ్మ, మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్, దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శి పల్లె మురళి, కార్యవర్గ సభ్యులు జి.శివాని, డి.లక్ష్మి, యం.రాణి, కీర్తి, రాములు, రమ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా జొన్నోజి రంగాచారి......

మనోహరాబాద్ 16అక్టోబర్(ప్రజా గొంతుక) యువతకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా పార్టీ అభివృద్ధిలో వారు ముందుండాలనే సంకల్పంతో యువ నాయకులకు గ్రామ కమిటీలో అవకాశం కల్పించినట్లు మెదక్ జిల్లా మనోహరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి తెలిపారు.గురువారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో గ్రామ అధ్యక్షుడిగా జొన్నోజి రంగాచారి,ఉప అధ్యక్షుడిగా కనిగిరి అమరేందర్,జనరల్ సెక్రటరీగా సర్విన్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కుమ్మరి మహేశ్,ఉప అధ్యక్షుడిగా మైలారం జానీ,జనరల్ సెక్రటరీగా జావేద్ లను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ నాయకులు కొత్తగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు సహకారాలు అందించాలని,రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా నూతన కమిటీ సభ్యులు,కార్యకర్తలు పని చేయాలని సూచించారు.అనంతరం నూతన అధ్యక్షులు రంగాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు.మాపై నమ్మకంతో అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా అందరితో కలసి పని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎరుకల నరసింహ,మద్దూరి శ్రీశైలం గౌడ్,జొన్నోజి నరసింహ చారి,ఆగని నరసింహ,కుంటెల్లి నరసింహ,గానుగు వెంకటేష్,కనిగిరి నరసింహ,బ్యాగరి వెంకటేష్,దండు సత్యనారాయణ,బ్యాగరి రమేశ్, మద్దూరి నాగరాజు, చాకలి మల్లేష్,పేదింటి చంద్రయ్య,మోహిన్,అన్వర్,ఎరుకల వెంకటేష్,కుమ్మరి శ్రీపాల్,దండు రమేశ్, మేడ్చల్ రమేశ్, ముస్తఫా,ఇస్మాయిల్, మండల యూత్ ఉప అధ్యక్షుడు మల్లేష్,అవుసుల నరసింహ చారి,గానుగు రామకృష్ణ,కనిగిరి ప్రభాకర్,గానుగు లక్ష్మణ్, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

# గంగాయి పల్లిలో పబ్బ మహేష్ గుప్త ఆర్థిక సహాయం.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 16 : మెదక్ జిల్లా.శివంపేట మండలం,గంగాయిపల్లి గ్రామంలో ఎం డి మైముద్, సైదుగారి బాలయ్య మరణించిన విషయం బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు తాటి పవన్ కుమార్ గుప్తా ధ్వారా తెలుసుకొని ఆ రెండు కుటుంబాలకు మొత్తం 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబాలకు ఎల్లా వేళల అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్.ఈ కార్యక్రమంలో గంగాయిపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల తో లక్కారం చెరువునుసందర్శించిన అధికారులు

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) కట్ట లేకేజీ, మరియు కట్ట పగుల్లు ఏర్పడ్డ విషయం గురించి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పిర్యాదు చేయగా వారి ఆదేశాల మేరకు ఇరిగేషన్ ఈఈ మనోహర్,డి ఈ రాజవర్ధన్ రెడ్డి,ఏ ఈ పృథ్వి చెరువు ను సందర్శించి నారు.ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్స్ కాసార్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి కొయ్యడ సైదులు గౌడ్ సీపేజ్ ద్వారా నీరు వృధా అవుతుంది అని తూము నుండి కూడ నీరు లీక్ అవుతుంది మరియు గత 2020 సంవత్సరం లో భారీ వరద వల్ల చెరువు కట్ట కు కొంత డామేజ్ జరిగిన ప్రాంతం నుండి లేకేజి అరికట్టి పూర్తి స్థాయి లో చెరువు కట్ట పటిష్టం చేయాలనీ అధికారులను కోరినారు. కట్ట మరమ్మత్తు పనులను వీలైనంత త్వరగా చేపట్టి ఈ ప్రాంత ప్రజల సాగు నీటి, త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలని ఒచ్చిన అధికారులకు చెప్పగా. చెరువు కట్ట మరమ్మతు పనులను చేపట్టెందుకు ఎస్టిమేషన్ తయారు చేసి స్థానిక శాసనసభ్యులు, మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి అందజేస్తామని అధికారులు చెప్పారు ఈ కార్యక్రమం లో దొమ్మటి దయాకర్ రెడ్డి, దుబ్బాక ఆకాష్ రెడ్డి, గుండెబోయిన నర్సింహా,పాశం రఘుపతి, పాశం కృష్ణయ్య, పాశం శ్రీను,పాశం రాజేష్, నూనె వినోద్, దేశెట్ల రాజు, ఎర్ర స్వామి బద్రి బాలకృష్ణ తదితరులు




# విద్యార్థుల ప్రగతిని పరిశీలించిన జిల్లా విద్యాధికారి

వెంకటాపురం, అక్టోబర్ (16) ప్రజా గొంతుక రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండలంలో, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు స్థానిక ఉన్నత పాఠశాలను సందర్శించి, ప్రార్థనా సమయంలో హాజరయ్యారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల ప్రగతి పత్రాలు, మార్క్ రిజిస్టర్లు పరిశీలించి, ప్రతి విద్యార్థి స్లిప్ టెస్ట్ ఫలితాల ఆధారంగా గ్రేడులను గుర్తించాల్సిందిగా ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన విద్యాధికారి, వారి భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఆంగ్లం, గణితం పట్ల ఉన్న సామర్థ్యాలను పరీక్షించారు. స్వయంగా భౌతిక శాస్త్ర పాఠ్యాంశాన్ని బోధించి, విద్యార్థులకు ఉత్సాహాన్ని కలిగించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి, బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. వంట చేసే వారితో మాట్లాడి, ప్రతిరోజు మెనూ ప్రకారం తప్పనిసరిగా ఆహారం వండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జీ.వి.వి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లా నూతన డి పి ఆర్ ఓ గా. బి తిరుమల.

కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా నూతన డిపిఆర్ఓగా నియామకమైన బి.తిరుమల గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను కలిసి పూల బోకేమో అందజేసి డిపిఆర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందజేయడంలో వివిధ ప్రచార మాధ్యమాలతో సమన్వయం చేస్తూ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అదిలాబాద్ జిల్లా డిపిఆర్ఓగా విధులు నిర్వహిస్తూ కామారెడ్డి జిల్లా డిపిఆర్ఓ గా ఆమె బదిలీపై వచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలి

రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తల డిమాండ్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చిపార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బందుకు జిల్లా వ్యాప్తంగా వాణిజ్య వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు హోటల్లు సహకరించాలని పలు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. బంద్ విజయవంతం చేయాలని కోరుతూ గురువారం స్థానిక మహావీర్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జన సమితి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన తరగతుల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును పార్లమెంట్లో వెంటనే చట్టం చేయాలని వారు ముక్తకంఠంతో కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ అధ్యక్షత వహించగా తెలంగాణజనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్,. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందాడి డేవిడ్ కుమార్,%ఎ%% సంక్షేమ సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంత సత్నారాయణ పిళ్ళై,మాదిగఉద్యోగ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతలపాటి శ్రీరాములు, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల మధు, సిపిఐ యం జిల్లా నాయకులు మట్టిపల్లి సైదులు, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య , బి సి సంఘం అధ్యక్షుడు చలమల నరసింహ బి సి సంఘం జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగ,జనసేవ సమితి అధ్యక్షుడు తగుళ్ల జనార్ధన్ యాదవ్, యాదగిరిరావ్, సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ భద్రయ్యా,నార బోయిన కిరణ్, వెంకట్ యాదవ్,బాశపంగుసునీల్,, బచ్చలికూరి గోపి,వేణురాజ్, నిద్ర సంపత్,బొమ్మగాని వినయగౌడ్, పుల్లూరి సింహాద్రి ,భరత్ దండి ప్రవీణ్,రాజు,కుంచం వెంకట్, తదితరులుపాల్గొన్నారు.



# సీపీఆర్ మీద ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

వైద్యాధికారి కిరణ్ కుమార్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సీపీఆర్ మీద ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరిగా ఉండాలని వైద్యాధికారి కిరణ్ కుమార్ అన్నారు.సీపీఆర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బాయ్స్ హై స్కూల్ లో 108 సిబ్బందితో కలిసి సీపీఆర్ మీద అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. ఎవరికైనా అనుకోకుండా గుండె పనిచేయడం ఆగిపోయినపుడు సీపీఆర్ చేసి ఆ వ్యక్తిని ఎలా కాపాడాలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్,వైద్య సిబ్బంది మరియు 108 డిస్ట్రిక్ట్ మేనేజర్ మరియు 108 సిబ్బంది రహీం,చంద్రశేఖర్,వినోద్,షరీఫ్ పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు....

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంరైతును రాజును చేయాలనే లక్ష్యంతో రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలంలోని చిన్నరామచర్ల, నక్క వాని గూడెం, ఇటుకలపల్లి, రామచంద్రపురం, కొన్నే ,లింగంపల్లి సాల్వాపూర్ ,నాగిరెడ్డిపల్లి ,పడమటి కేశవాపూర్, గంగపురం గ్రామాలలో ఐకేపీ, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాలలోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని అన్నారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2389, రెండవ గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే సన్నవడ్లకు బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల్లో జమ కానున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యమని,వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరపాలని రైతులను ఎవరైనా ఇబ్బందులు పెడితే వెంటనే సమాచారం ఇవ్వాలని ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ బాలస్వామి, ఏపీఎం రవి, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ బండ కింది హరిబాబు, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిఎండి మసూద్ ,జంగిటి విద్యనాథ్, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య బాపిరెడ్డి, నారాయణరెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కల్లెం రమేష్, జ్యోతి భాస్కర్, ఇరుగు ప్రకాష్, కొండ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద గుడిసె వాసులకు కనీస సౌకర్యాలు కల్పించాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మల్లు స్వరాజ్యం కాలనీ 174 సర్వే నెంబర్లు లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నటువంటి నిరుపేద గుడిసె వాసులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం నగర్ కాలనీ నుండి ర్యాలీ నిర్వహించి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపిఎం జిల్లా కార్యదర్శి మొక్కు కనుక రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరాలుగా మల్లు స్వరాజ్యం కాలనీ 174 సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నటువంటి గుడిసె వాసులకు కనీస సౌకర్యాలు అయిన కరెంటు మంచినీరు డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని అనేకమంది నివసిస్తున్నటువంటి కాలనీలో కనీసం మంచినీటి వసతి లేక గుడిసె వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాజ్యాంగబద్ధంగా అందవలసిన కనీస సౌకర్యాలు పేదలకు అందకపోవడం దురదృష్టకరమన్నారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కనీస సౌకర్యాలు వెంటనే కల్పించి పేదలను ఆదుకోవాలి అన్నారు అలాగే గుడిసెల్లో నివాసం ఉంటున్న వారు కరెంటు లేకపోవడంతో విషపురుగులతో భయ బ్రాంతులకు గురవుతున్నారన్నారు మల్లుస్వరాజ్యం కాలనీలో నివాసముంటున్న పేదలకు ఇంట్లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని లేనిచో పేదలను సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు అనంతరం గుడిసె వాసులు స్థానిక ఎమ్మార్వో గారికి వ్యక్తిగత దరఖాస్తులు అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పర్వతం నర్సింహులు సిపిఎం నాయకులు పొన్నాల పొన్నాల రాజవ్వ తాడూరివెంకటమ్మ చొక్కాం సులోచన కిష్టయ్య చంద్రం కస్తూరి సిద్ధులు బాలరాజు గంధమల నరసింహస్వామి రాళ్ల బండి కనకాచారి గంధ మల్ల మనోహర్ సుహాసిని దండుగుల మురళీకృష్ణ గిరిజన సంఘం జిల్లా నాయకులు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## బిసి బంద్ కు సగర సంఘం మద్దతు....




శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 16 (ప్రజాగొంతుక) : తెలంగాణ రాష్ట్రంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 వ తేదీన తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన బంద్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి లోని సగర సంఘం కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ బంద్ ద్వారా బిసి ల చైతన్యం ప్రదర్శించాలని పిలునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే సహించేది లేదని అన్నారు. రాజ్యాంగ సవరణ చేసి చట్ట పరంగానే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు.

# రైతుల కష్టాలు తెలిసిన ఏకైక నాయకుడు రవీందర్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట ,నారాయణపురం సదాశివపేట, నక్కవానిగూడెం, కాశి నగర్, గ్రామాలలో రైతులు విద్యుత్ ఓల్టేజి సమస్యలతో రైతులు బాధపడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్ స్టేషన్ ను మంజూరు చేయిస్తే అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉండాలని బెదిరించడంతో, సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రజల కోసం కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉండి ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక నాయకుడు మాసాపేట రవీందర్ రెడ్డి అని టిపిసిసి జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్ అన్నారు. జనగామ నియోజకవర్గం లో ఐదు మండలాలకు తపాస్పల్లి రిజర్వాయర్ నుండి రావలసిన నీళ్లను సిద్దిపేట జిల్లాకు గత పది సంవత్సరాలుగా నీళ్లు తరలి వెళ్తున్న అప్పటి ఎమ్మెల్యే ,ఇప్పటి ఎమ్మెల్యే మౌనంగా ఉండి వారికి సహకరించి నేడు ఇక్కడి ప్రాంతానికి నీళ్లు రాకుండా ప్రధాన కారణం బిఆర్ఎస్ నాయకులు అని అన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ నాయకులతో, రైతులతో కలిసి నీటి విషయంలో తపస్పల్లి రిజర్వాయర్ వద్ద బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో రైతుబంధు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి జనగామ నియోజకవర్గ ప్రాంతంలో వడగండ్ల వర్షానికి రైతులు నష్టపోతే నష్టపరిహారం చెల్లించలేదు, ఏ ఒక్కరోజు కూడా రైతులను పరామర్శించలేదు. ప్రజలు తినే సన్నబియ్యం కు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇస్తుంటే దొడ్డువడ్లకు బోనస్ ఇవ్వాలంటే పల్లా రాజేశ్వర్ రెడ్డి సన్న బియ్యం ను వ్యతిరేకిస్తున్నట్లే అని తెలియజేశారు. రైతులను మోసం చేసి నీటిని సిద్దిపేట ప్రాంతాన్ని తరలించిన బిఆర్ఎస్ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ గ్రామంలో కూడా ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జయింట్ కన్వీనర్ జంగిటి నరేష్ ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్ల మహేందర్, రమేష్, పోచన్నపేట యూత్ అధ్యక్షులు శ్రీపతి అనిల్, శ్రీనివాస్, మల్లేష్, కర్ణాకర్ కార్యకర్తలు ,నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

## కొండగట్టులో విద్యుత్ షాక్ తో మహిళా మృతి

ప్రజా గొంతుక / మల్యాల అక్టోబర్16జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. గోదావరిఖనికి చెందిన రాజేశ్వరి (85) అనే వృద్ధురాలు స్వామి దర్శనానికి వచ్చి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందారు. కళ్యాణ కట్ట వద్ద నీళ్లు చల్లుకొనే సమయంలో విద్యుత్ ఉన్న స్థంభాన్ని తాకడం వల్ల ప్రమాదం జరిగింది. ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించినా ప్రాణాలు నిలువలేదు.భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆలయ పరిసరాల్లో విద్యుత్ సదుపాయాలను సరిచేయాలని డిమాండ్ చేశారు.